వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 30, అక్టోబర్ 2024 | 16 పేజీలు

## సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి



వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క

16లో..

# ఆయన ఇలాఖాలో మూడు నెలలకే పోలీస్ బాస్ ఔట్..?

2 లో..

**కారణాలు అంతుచిక్కక తల పట్టుకుంటున్న స్టేషన్ ఆఫీసర్లు**




హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త : అప్పుడు ఆయనొక పోలీస్ బాస్ ఇప్పుడు నియోజకవర్గ ప్రతినిధి. ఆయన ఇలాఖాలో ఏ పోలీస్ అధికారి పని చేయాలంటే మూడు నెలలే గడువు. కారణాలు తెలియక తలపట్టుకుంటున్న పోలీస్ స్టేషన్ అధికారులు. ఈ రోజు వరకు ఆయన కింద ఉన్న పోలీస్ స్టేషన్లు 8. అక్కడ ఏ పోలీసు అధికారి కూడా మూడు నెలలు మించి పనిచేయడం లేదు. ప్రస్తుతం నాల్గవ స్టేషన్ ఆఫీసర్‌గా ఉన్న పోలీసు అధికారి ఎప్పుడు ఉద్యోగం ఊడిపోతుందోనని, ఏ క్షణంలో ట్రాన్స్‌ఫర్ లెటర్ చేతికి అందుతుందోనని టెన్షన్‌గా ఉద్యోగం చేస్తున్నారు.పోలీసు ఉద్యోగం ఎక్కడ ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియదు. ఇక్కడ మాత్రం బదిలీలపై ఉత్కంఠ నెలకొంది.

## ములుగు జిల్లా డీఎం&హెచ్వో గా డా.గోపాల్ రావు

ములుగు జిల్లా, ప్రభాతవార్త: ప్రస్తుతం వీరు వరంగల్ జిల్లా లో డిప్యూటీ సివిల్ సర్జన్ గా (DCS) విధులు నిర్వహిస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం హనుమకొండ డిఎంహెచ్వో గా ఉండి,ములుగు జిల్లా ఇన్చార్జి డిఎం & హెచ్ఓ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అప్పయ్య ప్రభుత్వ ఉత్తర్వులు అందిన వెంటనే తిరిగి యధావిధిగా హనుమకొండ డిఎంహెచ్ఓగా కొనసాగనున్నారు.

## బల్దియాలో చక్రం తిప్పుతున్న సిసిలు




2 లో..

**అశోకుని పెత్తనం.. అంతు చిక్కని మరో సిసి మాయజాలం**

**బల్దియా సిబ్బందిపై పెత్తనం**

**ఓ ప్రజాప్రతినిధి సిసి తతంగంపై విమర్శలు**

**చరవాణికి స్పందించని సిసిలు**

**దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకుంటున్న సిసిలు**

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త: గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పెద్దలకు వ్యక్తిగత సహాయకులుగా ఉన్న ఇద్దరు సిసిలు దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే సామెతను క్రమం తప్పకుండా పాటిస్తున్నారు. ఓ సిసి ప్రజాప్రతినిధికి తెలియకుండానే ఆయనకు లాభం చేకూర్చేలా అనుకూలమైన కొన్నిపనులు చక్కబెట్టుకుంటున్నారనే ఆరోపణలు బల్దియా చుట్టు చక్కెర్లు కొడుతున్నాయి. బల్దియా పెద్దల క్యాంప్ క్లర్కు వ్యవహారం దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుపడుతున్నట్టుగా ఆయన ప్రవర్తన ఉంది. ఇటు సిబ్బందికి, బల్దియాలోని తాత్కలిక ఉద్యోగుల బదిలీల్లోకి కీలక పాత్ర పోషిస్తూ అధికారులకు..

## పోలీసు అమరుల త్యాగాలను స్మరించుకోవాలి




ఈస్ట్ జోన్ డిసిపి రవిందర్

2లో..

# ఆయన ఇలాఖాలో మూడు నెలలకే పోలీస్ బాస్ ఔట్..?

మొదటిపేజీ తరువాయి

**వర్ధన్నపేట నియోజకవర్గంలో 8 పోలీస్ స్టేషన్లు...**

వర్ధన్నపేట నియోజకవర్గంలో వర్ధన్నపేట, పర్వతగిరి, ఎనుమాముల మార్కెట్, హసన్‌పర్తి, కాకతీయ యూనివర్సిటీ, మడికొండ, మామునూరు, ఐనవోలు పోలీస్ స్టేషన్లు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిధిలో ఉంటాయి. ఎక్కడ మాత్రం పనిచేసే పోలీసు అధికారి గడువు మాత్రం మూడు నెలలే. కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వానికంటే ముందు ఎం.అంజయ్య స్టేషన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించాడు. అతడిని ఫిబ్రవరి 24లో ట్రాన్స్ ఫర్ చేయగా ఎం.చేరాలు బాధ్యతలు చేపట్టారు. చేరాలు కేవలం నెల వ్యవధిలోనే బదిలీపై వెళ్లాడు. ఆ స్థానంలో బి.సంజీవ్ పోలీస్ అదికారిగా స్టేషన్ బాధ్యతలు చేపట్టారు. ఇతడిని అక్టోబరులో బదిలీ చేస్తూ ప్రస్తుతం రవి విధి నిర్వహణలో ఉన్నారు. మడికొండ ప్రభుత్వ ప్రారంభ సమయంలో రవికుమార్ స్టేషన్ ఆఫీసర్‌గా విదులు నిర్వహిస్తుంటే రవిని బదిలీ చేస్తూ వేణును తీసుకున్నారు. అతి కొద్దికాలంలోనే ప్రతాప్‌కు బాధ్యతలు ఇచ్చారు. ప్రతాప్ అతితక్కువ సమయంలోనే బదిలీపై వెళ్లగా ప్రస్తుతం పుల్యాల కిషన్ స్టేషన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఎనుమాముల మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో మొదట విశ్వేశ్వర్ స్టేషన్ ఆఫీసర్‌గా ఉంటే అతడిని బదిలీ చేస్తూ పులి రమేష్‌కు ఉత్తర్వులు జారీ చేశారు. రమేష్ తరువాత పుల్యాల కిషన్ బాధ్యతలు చేపట్టారు. పుల్యాల కిషన్‌ను మారుస్తూ మరొకరికి ఎనుమాముల పోలీస్‌స్టేషన్ పోలీస్ అధికారిని తీసుకుని పుల్యాల కిషన్‌ను మడికొండకు బదిలీ చేశారు. ఇదేబాటలో పర్వతగిరి, హసన్‌పర్తి, ఐనవోలు తదితర మండల కేంద్రాల్లో పోలీస్‌స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌లుగా పని చేస్తున్న పోలీస్ అధికారులు మూడు నెలలకు ఒకసారి మారడం నియోజకవర్గంలో చర్చనీయాంశమైంది.

**గతంలో...**

గతంలో ఇదే వర్ధన్నపేట నియోజకవర్గంలో పోలీస్ అధికారులను బదిలీ చేయాలంటే ఒక్కో పోలీస్‌స్టేషన్‌కు రెండు మూడు నియోజకవర్గాలకు సంబంధించిన గ్రామాలు ఉండేవి. ఆ కారణం చేత పోలీస్ అధికారిని ట్రాన్స్ ఫర్ చేయాలంటే కనీసం ఇద్దరు ఎమ్మెల్యేల జోక్యం ఉండేది. ప్రస్తుతం పోలీస్ అధికారుల పని తీరు నచ్చక బదిలీ అవుతున్నారా, స్థానిక నాయకులకు ఇష్టం లేక మారుస్తున్నారా అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ఏది ఏమైనా ఒక పోలీస్ అధికారి ఆ మండలంలో విధి నిర్వహణ సక్రమంగా చేయాలంటే కనీసం ఆ మండలం గురించి అర్థమయ్యే వరకు మూడు నెలలు




పడుతుంది. అర్థమయ్యేలోపే అట్టి పోలీస్ అధికారి బదిలీపై వెళ్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ప్రతినిధి పోలీస్ అధికారులను ప్రతి మూడు నెలలకు ఒకసారి బదిలీ చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే సామాన్యులకు పోలీసు సేవలు అందేలా చూస్తారని వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

## బీఆర్ఎస్‌పై కక్షతో రూ.60 లక్షల పనులు రద్దు

**ప్రజా సంక్షేమంపై ఆంక్షలా**

**అభివృద్ధి పనుల రద్దు సరికాదు**

**17 వ వార్డు కౌన్సిలర్ పాలకుర్తి గోపి**



**పరకాల,ప్రభాతవార్త:** పరకాల పురపాలక సంఘం 17వ వార్డు అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన రూ.60 లక్షల అభివృద్ధి పనులను రద్దుచేసి కాంగ్రెస్ పార్టీ కక్షలు సాదింపు చర్యలను పాల్పడుతున్నాదిన 17వ వార్డు కౌన్సిలర్ పాలకుర్తి గోపి ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు.17వ వార్డు నరిదిలో సీసీ రోడ్డు పనులను టీయూఎఫ్ఐడిసి ద్వారా అందించిన అభివృద్ధి నిదుల మంజూరును రేవూరి ప్రకాశ్‌రెడ్డి రద్దు చేశారని ఆరోపించారు.ఆ పనులను టెండర్లు కూడా పూర్తయ్యాయన్నారు.గత నెలలో మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో నిలిచిపోయిన పనులు చేపటేటన విదంగా కాంట్రక్టర్‌ను ఆదేశించాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డికి వినతిపత్రం కూడా అందజేసినట్లు కౌన్సిలర్ గోపి పేర్కొన్నారు.వీటన్నిటినీ ఆపాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం సరికాదన్నారు.గత ప్రభుత్వ ఆనవాళ్లు లేకుండా చేయడానికి ఎమ్మెల్యే కంకణం కట్టుకున్నారు.పని చేయాలే తప్ప కక్షపూరిత రాజకీయాలు చేయరాదన్నారు.గత ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ అవి ప్రజల అవసరాల కోసమే కాబట్టి ఆ పనులను పూర్తి చేసేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో వార్డు ప్రజలతో మమేకమై ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# పోలీసు అమరుల త్యాగాలను స్మరించుకోవాలి

**పరకాల,ప్రభాతవార్త:** విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ఈస్ట్ జోన్ డిసిపి రవిందర్ తెలిపారు.మంగళవారం పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పరకాల పట్టణంలోని జీఎంఆర్ గార్డెన్‌లో ఏసిపి కిషోర్‌కుమార్ ఆద్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 106 మంది ముదకులు రక్త దానం చేశారు.అనంతరం డిసిపి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ పోలీసుల భాద్యత అని అన్నారు.విధి నిర్వహణలో ఎంత మంది పోలీసులు అమరులయ్యారని వారదరిని పోలీసు ఆమరవీరుల వారోత్సవాల సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.శాంతి భద్రతల కోసం ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా ఎంతో మంది పోలీసులు విధి నిర్వహణో అసువులు బాసారిని వారందరిని స్మరించుకుంటూ ఈ వారోత్సవాలను జరుగుతుందని ఆయన తెలిపారు.రక్తదానం మహాదానమని రక్తదానంపై అపోహలు వద్దన్నారు.అనంతరం రక్తదానం చేసిన పోలీసులను యువకులను విద్యార్థులను డిసిపి అభినందించి ఫ్రూట్స్ సర్టిఫికెట్ అందించారు.అనంతరం ఏసిపి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహించే వారోత్సవాలలో భాగంగా మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ రక్తదాన శిబిరంలో పోలీసు సిబ్బందితో సహ పులవురు యువకులు 106 మంది వరకు రక్త దానం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు ఏర్పడ్డ వ్యవస్థ పోలీసు వ్యవస్థ.శాంతి భద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లో కీలకంగా పని చేస్తున్నందన్నారు.అమరుల త్యాగాలు గుర్త చేసుకునేందుకు అక్టోబర్ 21న నుండి 31 వరకు పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ప్రజలకు పోలీసుల సేవలు చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల సీఐ క్రాంతికుమార్,ఎస్సై రమేష్ ఆత్మకూర్ సీఐ సంతోష్,ఎస్సై పరమేష్,దామెర ఎస్సై అశోక్,శాయంపేట ఎస్సై ప్రమోద్‌కుమార్,పరకాల సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఘనంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సే నపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## బల్దియాలో చక్రం తిప్పుతున్న సిసిలు

మొదటిపేజీ తరువాయి

చరవాణిలోనే హుకుం జారీ చేసి పనులు చక్కబెడుతుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏదైనా సమస్యపై బల్దియా పెద్దలను సంప్రదించాలన్నా, ఏదైనా సమస్యపై వివరణ కోరదామన్నా వీరు కనీసం చరవాణిలో స్పందించరు. ఎందుకంటే బల్దియా పెద్దల కన్నా ఆయా పనులతో వారే బిజీ. ఇక ఓ క్లర్క్ సిసి కార్యాలయ సిబ్బందిని కూడా పీల్చి పిప్పి చేస్తున్నాడనే గగ్గోలు పెడుతున్నారు. గతంలో ఈయన ప్రవర్తనకు ఓ డ్రైవర్ ఆత్మహత్యకు కారకుడయ్యాడనే నిందను మూట కట్టుకున్నాడు. సిబ్బంది విధులకు ఆటంకం కలిగిస్తూ ఇబ్బందులు గురి చేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రేటర్ వరంగల్ నగరంలోని ఓ ప్రజాప్రతినిధి క్యాంపు కార్యాలయంలో క్యాంప్ క్లర్క్ (సిసి)గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి కార్యాలయంలోనే చక్రం తిప్పుతున్నట్లు సమాచారం. అధికారులకు సైతం చరవాణిలోనే హుకుం జారీ చేస్తూ సదరు ప్రజాప్రతినిధికి తెలియకుండానే అన్ని రకాల పనులు ఆయనకు అనుగుణంగా చక్కబెట్టుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజాప్రతినిధి కలవాలన్నా ఈయననే మొదట ప్రసన్నం చేసుకోవాల్సిందే.

లేదంటే కలవనివ్వకుండా బయటి నుంచి బయటకే పంపిస్తున్నట్టు తెలుస్తోంది. ఇలాంటి చవకబారు చర్యలకు, తతంగాలకు పాల్పడుతున్న వారితో ప్రజలకు సేవలందించే ప్రజాప్రతినిధులపై తీవ్ర ప్రభావం పడుతుందని, వారి రాజకీయ భవిష్యత్‌కు కూడా ప్రమాదం పొంచి ఉందని బల్దియా అధికారులు, సిబ్బందితో పాటు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా బల్దియాలో సిబ్బందిపై పెత్తనం చెలాయిస్తూ ఉద్యోగుల ఉద్యోగాల్లో చిచ్చు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుస్తోంది. మరో సిసి అంతు చిక్కని బిల్లుల మాయ జాలంపై మరో కథనం త్వరలో ..

## కుంగే ప్రాజెక్టులు మీవి శాశ్వత ప్రాజెక్టు మావి

**దళిత నాయకునికి గ్రంథాలయ ఛైర్మన్**

**పదినెలల ప్రజా ఆదరణ పాలన మాది**

**నియోజకవర్గ అభివృద్ధిని మరిచిన ఘనత మీది : కాంగ్రెస్**

**భీమదేవరపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :**

దేశవ్యాప్తంగా శాశ్వత ప్రాజెక్టులు నిర్మించింది కాంగ్రెస్ అయితే కుంగే ప్రాజెక్టులు కట్టింది టీఆర్ఎస్ ప్రభుత్వమని మాజీ ఉపసర్పంచ్ మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొలుగూరి రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రోజున మండల కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటు చేసి ప్రెస్‌మీట్‌లో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి శూన్యమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నా అని విమర్శించడం తగదని హెచ్చరించారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన దళిత నాయకుడిని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ ఛైర్మన్‌గా మంత్రి నియమించారని గుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో కరీంనగర్ ఎంపీగా ఉండి ఏడు నియోజకవర్గాల ప్రజలతో సంబంధాలు కలిగి ఉన్నారని అన్నారు గౌరవెల్లి నిర్వాసితులను రైతులను పోలీసులతో హింసించింది మీరు కాదా అని ప్రశ్నించారు.

గౌరవెల్లి ప్రాజెక్టుల అభివృద్ధికి 400 కోట్లు మంజూరు చేయించిన ఘనత స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ అని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధిని పది సంవత్సరాలు మరిచిన ఘనత మీద అయితే పది నెలల ప్రజాధరణ పాలన ఘనత మాది అని అన్నారు. నియోజకవర్గంలోని రైతాంగ అభివృద్ధికి నిరుద్యోగులను ఉద్యోగ అవకాశాలు కలిపించేందుకు నిరంతరం మంత్రి కృషి చేస్తారని అన్నారు. మంత్రిపై నిరాదరణ ఆరోపణలు చేసే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆదరి రవీందర్ రాజు రెడ్డి, నరేందర్ గౌడ్, మాచర్ల సదానందం, దస్తరి కిషోర్, వమీసం మహేష్, జాన ప్రవీణ్, బొల్లంపల్లి ప్రకాష్, గజ్జల సురేష్, హరికృష్ణ, ముల్కనూర్ సమ్మక్క సారక్క ఛైర్మన్ వీరస్వామి గుడి కందుల రాజు, ఇట్టవేణి నాగరాజు, ప్రవీణ్ మాదుగుల సంపత్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాస్టర్ సంతకాలపై నిర్లక్ష్యం వద్దు : ఏపిడిఓ శ్రీనివాసరావు

**ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్‌లపై అపరాధం రుసుము**

**భీమదేవరపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2023 - 2024 సంవత్సరం 14వ విడత సామాజిక తనిఖీల్లో అధికారులు అపరాధ రుసుములు నమోదు చేశారు. మండల పరిధి గ్రామ పంచాయతీల వారీగా తనిఖీలలో నిర్వహించగా మాస్టర్స్ సంతకాలపై నిర్లక్ష్యం వహించడని పంచాయతీ సెక్రెటరీ బాధ్యతగా వివరించాలని ఏపి డిఓ శ్రీనివాసరావు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ఆఫీసర్ సాగరికం నాగరాజు ఎంపీడీవో వీరేశం ఏపీ ఒక కుమారస్వామి సీనియర్ క్వాలిటీ అధికారి పుష్పలత ఎస్ ఆర్పి కుమార్ డీఆర్పిలు డిటిపి శ్రీధర్ రావు పంచాయతీ సెక్రెటరీలు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారం పిల్లల ఎదుగుదలకు దోహదం

నల్లబెల్లి, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)



పిల్లలు తరుచూ పౌష్టికాహారం తీసుకుంటేనే వారి శరీర ఎదుగుదలతో పాటు మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి అనుముల నితీష్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రవీందర్ అధ్యక్షతన పౌష్టికాహారం విద్యార్థులకు అందించే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా నితీష్ మాట్లాడుతూ బాల బాలికలు బాల్య దశ నుండే పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడానికి అలవాటు పడినట్లయితే శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఎదుగుదలలో ముందుంటారని ఆయన విద్యార్థులకు సూచించారు.ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించడంతోపాటు క్రీడలలో రాణించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించి సమాజంలోని సుస్థిర స్థానాన్ని కల్పించుకోవాలని ఆయన పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురం బద్రీనాథ్, కందుల గోవర్ధన్, రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు వైనాల మధు, కడియాల విజయ్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులుగా సునీల్ కుమార్

చెన్నారావుపేట, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నర్సంపేట డివిజన్ ఉపాధ్యక్షులుగా మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సింగారపు సునీల్ కుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర కమిటీ చైర్మన్ చీమ శ్రీనివాస్ ఇందుకు సంబంధించి నియామక పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ ఉద్యమకారుల ఐక్యతకు తన వంతు కృషి చేస్తానన్నారు.తనపై నమ్మకంతో ఉపాధ్యక్షునిగా బాధ్యతలు ఇవ్వడం పట్ల పలువురికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఉప్పరపల్లి విద్యార్థిని

చెన్నారావుపేట, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎంపికయ్యారు.వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్జీఎఫ్ఐ) అండర్ 14 ఖోఖో బాల బాలికల పోటీలలో ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థి గునిగంటి శ్రీజ అత్యుత్తమ ప్రతిభ కనపరిచిందని ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలు వచ్చేనెల 2, 3, 4 తేదీలలో కామారెడ్డి జిల్లాలో జరుగుతున్నాయన్నారు.రాష్ట్రస్థాయి పోటీలలో సైతం శ్రీజ అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని కోరారు.ఈ మేరకు విద్యార్థితో పాటు వ్యాయామ ఉపాధ్యాయులను హెచ్ఎం జయ ఉపాధ్యాయులు ఎస్ సునీత, రాగి శశిధర్, కె సంతోష్ కుమార్, పిన్నింటిబాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిరలు అభినందించారు.



## నర్సంపేట ఆర్డీవోగా ఉమారాణి

నర్సంపేట, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)



నర్సంపేట ఆర్డీవోగా ఉమారాణి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఆర్డీవోగా పనిచేసిన కృష్ణవేణి బదిలీపై వెళ్లగా సివిల్ సప్లై శాఖ నుంచి ఉమారాణిని నర్సంపేటకు కేటాయించారు. దీంతో ఉమారాణి నేడు విధుల్లో చేరారు. గతంలో ఈమె నర్సంపేట తహసీల్దార్గా పనిచేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## సెర్ప్ కార్యక్రమాలపై అధికారులతో సమావేశం

ఖానాపురం, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)



సెర్ప్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై వీవోఏలతో ఏపీడీ రేణుక మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సెర్ప్ నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలపైన రివ్యూ నిర్వహించారు. ఐబీ బ్యాంక్ లింకేజీ.. జీవనోపాదులపై వీవోఏలకు దిశా నిర్దేశం చేశారు. నిర్దేశించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఫామ్ డీపీఎం సరిత, ఏపీఎం కందికి సుధాకర్, ఏపీఎం ప్రేమోజ్, ఎంఎస్ కవిత, కృష్ణకుమారి, సీసీలు, అన్ని గ్రామాల వీవోఏలు హాజరయ్యారు.

## ఆటో కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది.

**-టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్**

నర్సంపేట, అక్టోబర్ 29. (ప్రభాతవార్త)



ఆటో కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. పాకాల రోడ్డు ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షునిగా దండుగుల అశోక్ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ను ఆటో యూనియన్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామానంద్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణంలోని ఆటో యూనియన్ సభ్యులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అనంతరం నర్సంపేట పట్టణ ఎస్ని మర్యాదపూర్వకంగా కలిశారు.యూనియన్ గౌరవ అధ్యక్షులుగా శివన్న, అధ్యక్షులు దండుగుల అశోక్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, కోశాధికారిగా వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా రమేష్, సలహాదారులుగా చంద్రమౌళి, సభ్యులుగా కోడి భాస్కర్ తదితరులను ఎన్నుకున్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)



ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్వో డాక్టర్ ప్రకాష్ అన్నారు.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా సిబ్బంది రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు అయితే నాణ్యమైన వైద్యము రవాణా సౌకర్యం, మందులు, పారితోషకం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణప్రాంత ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ రాజ్, సిహెచ్వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, పిహెచ్ఎన్ మనోజ, సూపర్వైజర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

## స్నేహ సంఘాలతో బాలికల్లో ఆత్మవిశ్వాసం

చెన్నారావుపేట, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)



కిశోర్ బాలికల కోసం ఏర్పాటు అవుతున్న స్నేహ సంఘాలతో వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ అన్నారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు స్నేహ బాలికల సంఘాల అవగాహన కార్యక్రమం ప్రిన్సిపల్ జ్యోతి అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేశారు.ఇందులో పాల్గొన్న మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమంలో గత 21 సంవత్సరాల నుండి అనేక కార్యక్రమాలను మహిళలకు పేదలకు,రైతులకు రకరకాల సేవా కార్యక్రమాలలో ప్రాజెక్టు తరుపున పని చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం స్నేహ సంఘాల ద్వారా 14 నుండి 18 సంవత్సరాల వయసు గల కిషోర బాలికల కోసం పనిచేయడానికి ప్రాజెక్టు సిబ్బంది సిద్ధంగా ఉన్నారు.వీటి ద్వారా బాలికలను ఒక్కటి చేస్తూ ఆరోగ్యము,పోషణ, విద్య,రక్షణ,బాలల హక్కులు,జండర్ మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు.విద్యతో పాటు సామాజిక స్థితిగతులను వాస్తవ పరిస్థితులను వారికి అవగాహన కల్పిస్తూ వీరిలోని నూన్యత భావాన్ని తొలగిస్తూ మంచి నాయకత్వ పటిమతో ముందుకు నడిపించడమే స్నేహ సంఘాల యొక్క ఉద్దేశమని దీనికోసం మండలంలో స్నేహసంఘాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పల్లవి, సుజాత, కవిత, రజినీ, రజిత, శోభన, స్వప్న, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ కట్టయ్య, సుజాత, మంజుల, శ్రీలత, మాణిక్యం,పుప్పాల రజిత పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సెమినార్కి లింగాపురం విద్యార్థి

చెన్నారావుపేట, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)



జాతీయ స్థాయి సెమినార్కు మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన విద్యార్థి బూర వినయ్ కుమార్ ఎన్నికయ్యారు.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి వినయ్ కుమార్ మంగళవారం హైదరాబాద్లోని ఎస్సీ ఈఆర్టీలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచారు.కాగా నవంబర్ నెల 26వ తేదీన ముంబైలోని నెహ్రూ సెంటర్లో జరుగు జాతీయస్థాయి సైన్స్ సెమినార్కు ఎంపికయ్యాడని జిల్లా విద్యాధికారి మామిడి జ్ఞానేశ్వర్ జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.తెలంగాణలోని 33 జిల్లాలలో గత వారం జరిగిన జిల్లా స్థాయి సెమినార్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులందరూ మంగళవారం రాష్ట్రస్థాయి సెమినార్లో కృత్రిమ మేధస్సు సంభావ్యతలు ఆందోళనలు అనే అంశం మీద తమ యొక్క సెమినార్ పేపర్ను ప్రజెంట్ చేశారన్నారు.ఇందులో విద్యార్థి వినయ్కుమార్ ప్రెజెంటేషన్తో పాటుగా ఆప్టిట్యూడ్ టెస్ట్ వైవాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలన్నారు.ఈ మేరకు ఎస్సీ ఆర్టి ప్రతినిధులు సురేష్ బాబు, ఉమారాణి, విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరు ప్రతినిధి పొన్న రసన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం నగదు 2000 రూపాయలు బహుమతిని అందుకున్నాడు.కాగా విద్యార్థి వినయ్, గైడ్ టీచర్ చిప్ప పరమేశ్వర్ను పాఠశాల హెచ్ఎం అబ్దుస్సలీం ఉపాధ్యాయ బృందాన్ని జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్ అభినందించారు.

## కొయ్యూరు పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

మల్హర్రావు, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)

మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్లో పోలీస్ సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగిందని కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో వాడే ఆయుధాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో వాడే మెషిన్ మరియు ఇతర సర్వీస్ల గురించి విద్యార్థులకు అవగాహన నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బావి భారత పౌరులైన విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యథేచ్ఛగా సాగుతున్న అక్రమ ఎరువుల దందా..!?

**-తనిఖీలు నిల్ రవాణా ఫుల్..!?**

**-తెలంగాణ టు మహారాష్ట్ర అక్రమ రవాణకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన మహాదేవపూర్ మండలకేంద్రం..!?**

**-అధికారుల ప్రోద్బలంతో రెచ్చిపోతున్న ఫెర్టిలైజర్ యజమానుల దంద..!?**

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ**

*మహాదేవపూర్(కాటారం),అక్టోబర్ 29, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల అక్రమ ఎరువుల దందాకు అడ్డగా మారుతుందని ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆరోపించారు. మహాదేవ పూర్ మండలంలోని కొన్ని ఫెర్టిలైజర్ షాపుల నుండి అక్రమంగా ఫెర్టిలైజర్‌కు సంబంధించిన ఎరువులు సరిహద్దు దాటి మహారాష్ట్రకు తరలిపోతు న్నాయని అన్నారు. అంతేకాకుండా నాణ్యమైన ఎరువులను రైతులు అందించకుండా నాసిరకం ఎరువులను సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని దీంతో సన్నకారు రైతులు చాలావరకు నష్టపోతున్నారని, అలాంటి సన్నకారు రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఎద్దేవ చేశారు. సరిహద్దులు దాటి ఇంతగా యేదేచ్ఛగా పట్టపగలే అక్రమ రవాణా జరుగుతుంటే ఆపే వ్యవసాయ శాఖ అధికారులు కళ్లకు గంతలు కట్టుకొని విధులు నిర్వహిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. తక్కువ ధర కలిగిన ఎరువులను అధిక రేటుకు మహారాష్ట్రకు విక్రయిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారని, నాసిరకం ఎరువులను మండలానికి చెందిన రైతులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. తాజాగా ఓ ఫర్టిలైజర్ షాప్ ముందు ఓ రైతు ఆందోళన చేసిన సందర్భం సైతం ఉందని గుర్తు చేశారు. ఓ వైపు ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుంటే ఫర్టీలైజర్ షాపుల యజమానులు మాత్రం నాసిరకం ఎరువులు విక్రయిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులపై జిల్లా స్థాయి అధికారులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.

## పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**-డిసిసి అధ్యక్షులు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి**

*కాటారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులు అయినా పట్టభద్రులు అందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని డిసిసి అధ్యక్షుడు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మట్లాడుతూ..త్వరలో జరగబోయే ఉమ్మడి మెదక్-నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులు అయినా యువతి యువకులు పట్టభద్రుల ఓటు కోసం స్థానిక మీసేవ కేంద్రంలో ఓటు నమోదు చేసుకోవాలి అన్నారు. పట్టభద్రులు ఐన యువతి, యువకులకు ఇది ఒక చక్కటి అవకాశం అని మీయొక్క అమూల్యమైన ఓటు ద్వారా సరైన అభ్యర్థిని శాసనమండలికి పంపడానికి అవకాశం ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గద్దె సమ్మిరెడ్డి, పంతకాని సమ్మయ్య, కుంభం రమేష్ రెడ్డి, ఐత మధు రెడ్డి, మహేష్ రెడ్డి, గోమాస మధు, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్

*గణపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

గణపురం పోలీసు స్టేషన్లలో అమరవీరుల వారోత్స వాలను పురస్కరించుకొని మంగళవారం గణపురం పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీసుల అమవీరుల స్ఫూర్తితో వారోత్స వాలు నిర్వహించడం జరుగుతుందని వారిని గుర్తు చేసుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ నిర్వహించి ఆయుధాల వినియోగం చట్టాలపై అవగాహన కల్పించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.




## ఏఈఈ నిర్లక్ష్యం వల్ల జీపి సిబ్బందికి వేతనాలు రావడం లేదు..!

**-5 గ్రామ పంచాయతీల జీపి సిబ్బంది వేడుకోలు..**

*మహాముత్తారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలం పరిధిలోని పెగడపల్లి, రేగుల గూడెం, ప్రేమ్ నగర్, సింగారం స్తంభంపల్లి(పీకే) గ్రామపంచాతీలకు పిఆర్‌ఏఈ ఎం.రమేష్ బాబు స్పెషల్ ఆఫీసర్‌గా ఉండేవారని వారు 30.09.2024 రిటైర్మెంట్ అయ్యారని తెలిపారని పేర్కొన్నారు. వారి స్థానంలో (ఏఈఈ ఐఅండ్‌సి) స్పెషల్ ఆఫీసర్‌గా డి.శ్రవణ్ కుమార్ నియమితులయ్యారు. వారు ఇప్పటివరకు మండల ఆఫీసుకు గాని, గ్రామపంచాయతీలకు గాని హాజరు కాకుండా, స్పేస్ మ్యాన్ చేంజ్ చేయకుండా కాలయాపన చేస్తున్నాడని ఆరోపించారు. వారి నిర్లక్ష్యం వలన ఈ 5గ్రామపంచాయతీలకు సంబంధించిన గ్రామ పంచాయతీ సిబ్బంది తమకు జీతాలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని, ఇప్పటికైనా స్పెషల్ ఆఫీసర్ స్పందించి తమకు వెంటనే వేతనాలు చెల్లించే విధంగా చూడాలని కోరుతున్నారు.

## రేగొండ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

*రేగొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



అమరవీరుల సంస్మరణ దినోత్స వాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీసు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సందీప్ కుమార్ పాఠశాల విద్యార్థులకు, చిన్నారులకు ఆయుధాలపై పలు విషయాలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్ విధులు, పోలీస్‌ల బాధ్యతలు, డయల్ 100, ఆయుధాల వాడకం వంటి తదితర అంశాలను వివరించారు. ఆయుధాలు ఏకే 47 గన్, మెటల్ డిటెక్టర్ ఎలా వాడుతారో తెలిపారు. కార్యక్రమంలో రెండవ ఎస్సై ఈశ్వరయ్య, ఏఎస్ఐ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది తాళ్లపల్లి లింగమూర్తి, ప్రవీణ్, శ్రీశైలం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మద్యం త్రాగి ఆటో నడిపిన ఆటో డ్రైవర్‌కి 2 రోజులు జైల్ శిక్ష

*కాటారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

సోమవారం మద్యం త్రాగి ఆటో డ్రైవింగ్ చేస్తున్న మహాముత్తారం మండలం జీలపల్లి గ్రామానికి చెందిన కాపుల రాజును డ్రంక్ అండ్ డ్రైవ్ చేయగా చెక్ చేసి మంగళవారం కోర్ట్‌లో ప్రవేశపెట్టగా జేఎఫ్ సీఎం భూపాలపల్లి రెండు రోజులు జైల్ శిక్ష విధించడం జరిగిందని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. కావున వాహనదారులు ఎవరు మద్యం త్రాగి వాహనం నడపరాదని హెచ్చరించినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.

కాటారం వార్త

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

*చిట్యాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



మండలంలోని పెంచరామి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మృతులు కొత్తపల్లి పద్మ, పబ్బ లచ్చమ్మల కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డిలు పరామర్శించి ఓదార్చారు. వారి వెంట నాయకులు కాసు కుమార్, బొమ్మ శరత్ బాబు, పిట్ట సురేష్, ఏరుకొండ రాజేందర్, దామెర రాజు, గుర్రం నరసయ్య, గుర్రం సంతు, కుమార్, లాలు సురేష్, మేకల పోశాలు, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*రేగొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మృతి చెందగా ఆయన కుటుంబాన్ని మంగళవారం బిజెపి జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన లకిడే రాములు సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, భూత్ అధ్యక్షులు లకిడే రాజు, బీజేవైఎం నాయకులు వాకిటి రాజు, నాయకులు ముడుపు విజేందర్రెడ్డి, పకిడే రాకేష్, వరికోలా కార్తీక్, రాంబాబు, రాజు తదితరులు ఉన్నారు.

## ఆయుర్వేద వైద్య విజ్ఞానంపై అవగాహన

*కాటారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

ధన్వంతరి జయంతి సందర్భంగా అంతర్జాతీయ 9వ ఆయుర్వేద దినోత్స వం పురస్కరించుకొని టిజిటిడబ్ల్యూఆర్‌జెసి బాయ్స్ కాటారం కళాశాలలో మెడికల్ క్యాంపును ఏర్పాటు మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయుర్వేదిక్ ఇంచార్జి డాక్టర్ తనుజారాణి, మెడికల్ ఆఫీసర్ అంబటిపల్లి జగదీష్ కన్నా, ఫార్మసిస్ట్ సునీత సుమన్ ఎస్ఎన్ఓ జార్జ్ రెడ్డి పాల్గొని ప్రాముఖ్యతాన్ని విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా ఆయుర్వేదం వైద్య విధానాన్ని విద్యార్థులకు అర్థమయ్యేటట్టు చెప్పి మెడికల్ క్యాంపులో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి మెడిసిన్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పల్ బి.లాలు, వైస్ ప్రిన్సి పల్స్ రాజేందర్,మాధమి, వెంకటయ్య, బలరాం,మహేందర్,పిడి, ఏఎన్ఎం ప్రీతి అధ్యాపక, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# బాల్యపు శ్రమను కలిసి కట్టుగా నిర్మూలిద్దాం

**-వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయసేవాధికార సంస్థల కార్యదర్శులు**

ప్రభాతవార్త-సుబేదారి:

వరంగల్, హనుమకొండ జిల్లాల మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ శాఖల అధికారులతో నగరంలోని హనుమకొండ బాల రక్షా భవన్‌లో సేవాధికార సంస్థ వరంగల్, హనుమకొండ జిల్లాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో వరంగల్ జిల్లా కార్యదర్శి యం సాయి కుమార్ మాట్లాడుతూ బాల కార్మికులను నిరోధించడానికి క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కోరారు. పిల్లల శారీరక, మానసిక వికాసానికి విఘాతం కలిగించే మరియు వారి విద్యను పొందడంలో ఆటంకం కలిగించే చర్యలు వారి హక్కులను భంగం కలిగించినట్లే అని పేర్కొన్నారు. కాబట్టి దేశ భవిష్యత్తును కాపాడేందుకు బాలకార్మిక వ్యవస్థకు పరిష్కారం చూపాల్సిన అవసరం మనందరిదీ అని గుర్తు చేశారు. బాల కార్మికుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతోపాటు పిల్లలకు విద్యాభోదన ఎందుకు అవసరం అనే కారణాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. హనుమకొండ జిల్లా కార్యదర్శి క్షమాదేశ్ పాండే మాట్లాడుతూ బాలల పరిరక్షణలో ఎదురయ్యే ఎటువంటి సమస్యలనైనా న్యాయ సేవాధికార సంస్థల దృష్టికి తీసుకువచ్చి న్యాయ సలహాలు సూచనలను పొందగలరు అని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయ



సేవాధికార సంస్థల విధులు, ఆశయాలు, లక్ష్యాల గురించి విపులంగా వివరించారు. ఈ అవగాహన సదస్సులో హనుమకొండ, వరంగల్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్‌లు అన్నమనేని అనిల్ చందర్‌రావు, కే వసుధ, జువెనైల్ జస్టిస్ బోర్డు సభ్యులు డాక్టర్ కె గోపికారాణి, మెరుగు సుభాష్, సభ్యులు డాక్టర్ ఆకులపల్లి మధు, ఎస్ సుజాత, బండ రామలీల, శాహేద, కజాంపురం దామోదర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అదికారి ఎస్ ప్రవీణ్ కుమార్, లీగల్ ఆఫీసర్ రాచపల్లి సురేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, సీడీపీఓలు కే మధురిమ, శ్రీదేవి, దెబోర, విద్యా, హైమావతి, భరోసా కేంద్రం ఎస్సై, విమిన్ హబ్, చైల్డ్ లైన్, సఖీ, ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల తరపున పోరాడుదాం

**-మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

ప్రభాతవార్త-సుబేదారి:



నక్కలగుట్టలోని టిఎస్ఎన్ పీడీసీఎల్ కార్యాలయం వద్ద విద్యుత్ చార్జీల పెంపుదల ఆలోచన ప్రతిపాదనల తిరస్కరణ సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచారు. పేదల తరపున బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపడాన్ని ఒప్పుకోబోమని మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. విద్యుత్ చార్జీల పెంపుదల ఆలోచన ప్రతిపాదనల తిరస్కరణ సందర్భంగా మంగళవారం సాయంత్రం నక్కలగుట్టలోని టిఎస్ఎన్‌టిపిడిసి ఎల్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచకుండా పోరాడిన ఘనత బిఆర్ఎస్ పార్టీ, మా నాయకుడు కేటీఆర్‌ది అని, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి గారిదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందన్నారు.

### సంబరాలను అడ్డుకున్న పోలీసులు-ఉద్రిక్తత

విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయన్ని వెనక్కి తీసుకున్న నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు వరంగల్ పశ్చిమనియోజవర్గ పరిధిలో మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో సంబరాల కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యాలయం నుంచి బైక్ పై నక్కలగుట్టలోని టిఎస్ఎన్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద చేరుకున్నారు. ఈ క్రమంలో అప్పటికే అక్కడికి చేరుకున్న సుబేదారి హనుమకొండ పోలీస్ స్టేషన్ సీఐలు, ఇతర పోలీసు సిబ్బంది కార్యాలయ గేట్లను మూసివేశారు. అయితే బిఆర్ఎస్ శ్రేణులు కార్యాలయం ఎదుట బాణసంచా కాల్చే ప్రయత్నం చేశారు. పోలీసు సిబ్బంది బిఆర్ఎస్ శ్రేణుల చేతుల్లో ఉన్న టపాసులను సైతం లాక్కునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. బిఆర్ఎస్ శ్రేణులపై పోలీసుల దౌర్జన్యానికి దిగారు. పలువురిని తోశేశారు. దీంతో దాస్యం వినయ్ భాస్కర్ నిరసన తెలపడంపై నిర్భంధం కొనసాగుతున్న వేళ కనీసం సంబరాలను సైతం చేసుకొనియకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు. ఈ నిరంకుశ నియంతృత్వ ప్రభుత్వపు పోకడలకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని అన్నారు. గతంలో సైతం దాస్యం వినయ్ భాస్కర్ చేపట్టిన పలు కార్యక్రమాలను పోలీసులు అడ్డుకోవాలని చూడడం గమనార్హం.

# సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**-హన్మకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య**

ప్రభాతవార్త-సుబేదారి:

హనమకొండ జిల్లాలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య న్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే మార్గదర్శకాలపై వివిధ శాఖల అధికారులు, జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎంపీఎస్‌వోలతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను ప్రభుత్వ మార్గదర్శకా ప్రకారం పకడ్బందీగా జరగాల న్నారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే కోసం మండలానికి ప్రత్యేక అధికారులుగా ఉన్న జిల్లా స్థాయి అధికారులతో పాటు ఎంపీడీవో, ఇతర అధికారుల పర్యవేక్షణలో ఎన్యుమరేటర్ల ద్వారా సర్వే జరుగుతుందన్నారు. ప్రతి గ్రామం వార్డులలో ఎన్యువ ంరేషన్ బ్లాక్‌ల ప్రకారం సర్వే జరుగుత ందన్నారు. బుధవారం మండల స్థాయిలో సర్వేకు సంబంధించి వివిధ అంశాలను తెలియజే సేందుకు ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను కలెక్టర్ అదేశించారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే మార్గదర్శకాపై శిక్షణ పొందిన అధికారులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జెడ్పిసీఈఓ విద్యాలత, పరకాల ఆర్డీవో డాక్టర్ కె నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డిపిఓ లక్ష్మి రమాకాంత్, కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, పరకాల మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఇతర అధికారులతో పాటు మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపివోలు తదితరులు పాల్గొన్నారు.






# నవంబర్ 4న మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

పర్వతగిరి, అక్టోబర్ 29, ప్రభాతవార్త



నవంబర్ 4న మాదిగ ఉపకులాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి అని మాదిగ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలో మాదిగ ఉపకులాల మండల స్థాయి సమావేశానికి వల్లందాస్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా మిద్దపాక రవీందర్, జన్ను నరసయ్యలు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలోని హసన్‌పర్తి మండల కేంద్రంలోని కెఎల్ఎన్ గార్డెన్‌లో జరుగు మాదిగ ఉపకులాల సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలకు సంఘాలకు అతీతంగా మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం సదస్సును మాదిగ జాతి బిడ్డలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ నాయకులు మిద్దెపాక రవీందర్, జన్ను నరసయ్యలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జన్ను రాములు, కంజర్ల మహేష్, జక్కి శ్రీకాంత్, మారపెల్లి ఎల్లయ్య, మసాని యాకుబ్, గబ్బట నరసయ్య, జంగిలి యాకయ్య, చిన్నపాక శ్రీనివాస్, జంగిలి భాస్కర్, బోట్ల మధు, తాటికాయల నరసయ్య, వల్లందాస్ వెంకటేశ్వర్లు, నరకుడు యాకయ్య, మంద కొమురయ్య, కందికట్ల శైలబ్ బాబు, బొక్కల ప్రభాకర్, గడ్డం ఉదయ్, రాపాక శ్రీనివాస్, జీడీ గట్టయ్య, వల్లందాస్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాలు

**-హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

ప్రభాతవార్త-సుబేదారి:



మనుమకొండ జిల్లా పరిధిలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో స్వీప్ ఆధ్వర్యంలో నూతన ఓటర్ల నమోదు కోసం విస్తృతంగా ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహించే యాక్షన్ ప్లాన్లో భాగంగా ఓటరు చైతన్య కార్యక్రమాలపై అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీ నుండి 26వ తేదీ వరకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 1వ తేదీన ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా కళాశాలల్లో 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదయ్యేందుకు కార్యక్రమం, క్యాంపస్ అంబాసిడర్లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందనా ్నరు. నవంబర్ 2వ తేదీన నెహ్రూ యువ కేంద్ర ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంఓ ఓటరు నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. 7వ తేదీన గిరిజన గ్రామాలలో ఓటరు నమోదు కార్యక్రమం, 8వ తేదీన మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమం, రంగోలి మెహంది కార్యక్రమాలు, 12వ తేదీన భావి ఓటర్లైన పాఠశాల, కళాశాలల విద్యార్థులతో ఎలక్ట్రోరల్ లిటరసీ క్లబ్ సమావేశాలు, 19వ తేదీన చునావా పాఠశాల మరియు మీ బిఎల్ఓ గురించి తెలుసుకొండి కార్యక్రమాలు. కంప్లీట్ 26వ తేదీన ఓటరు చైతన్యంపై ర్యాలీ, 2కె రన్, మానవహారం కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో విద్యాలత, ఆర్డీవో నారాయణ, సీపిఓ సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఖజానాధికారి, స్వీప్ నోడల్ అధికారి శ్రీనివాస్ కుమార్, ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జేపీసీ నాయకుల నిర్ణయం లేదు

### బిల్ట్ కార్మికుల నిర్ణయమే
### కోర్టు కేసుకు కార్మికులు సహకరించ లేదు
### అనవరంగా దూసిస్తే చర్యలు తప్పవు

**మంగపేట అక్టోబర్29, ప్రభాతవార్త** కమలాపురం బిల్ట్ కార్మికుల సెటిల్‌మెంట్ విషయంలో ఎటువంటి పొరపాట్లు జరగలేదని, కార్మికుల నిర్ణయం తీసుకుని జేపీసీ నాయకులు చర్చించి సమిష్టి నిర్ణయం మేరకే నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని దీనిలో జెపీసీ నాయకుల ఏకపక్ష నిర్ణయం ఎక్కడా లేదని నేడు కొందరు కార్మికులు అన్నీ తెలిసే జేపీసీ నాయకులపై ఆరోపణలు చేయడంలో ఎటువంటి నిజం లేదని కార్మికుల సంబందించిన ఒప్పంధంలో జేపీసీ నాయకుల సమిష్టి నిర్ణయాలు తీసుకున్నామని ఏఒక్కరి వ్యక్తి గత నిర్ణయాలకు తావు లేదని జేపీసీ నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసంద ర్భంగా బిల్ట్ మూసి వేసిన తర్వాత జరిగిన పరిణామాలను వారు ప్రకటనలో వివరించారు. ఎన్‌సీఎల్‌టీ కోర్టు తీర్పు అనంతరం దానిని పరిశీలించగా బిల్ట్‌లో పని చేసిన 64మంది సీనియర్ కార్మికులకు ఒక్క రూపాయి కూడా కెటాయించ లేదు. ఎన్‌సీఎల్‌టీ కోర్టు తీర్పులో యమునా నగర్ యూనిట్, కమలాపురం యూనిట్ రెండింటికీ కలిపి 9.49కోట్లు కెటాయించినట్లు ఉందని. అందులో కమలాపురం యూనీట్‌కు 6.49కోట్లు ఇవ్వడం జరిగిందని దీనిని గమనించి ఎన్‌సీఎల్‌టీ కోర్టులో కార్మికులకు అన్యాయం జరిగిందని పైకోర్టును ఆశ్రయించాలని జేపీసీ నిర్ణయించగా ఆవిషయాన్ని గేట్ మీటింగ్‌లో కార్మికులకు వివరించడం జరిగిందని వాట్సాప్ గ్రూపుల్లో, మీటింగ్‌లో వివరించడం జరిగిందని ఎన్‌సీఎల్‌టీ కోర్టులో అప్పీలు చేయడానికి లాయర్‌తో కేసు వేయించడానికి ఫీజు 15లక్షలకు ఒప్పించడం జరిగిందని కేసు ఫీజు ప్రతీ కార్మికుడు రూపాయలు వెయ్యి ఇవ్వాలని కోరగా దానికి కొందరు కార్మికులు స్పందించారు.




కేసు వాదించడానికి న్యాయవాదికి అడ్వాన్స్‌గా 5లక్షలు అందించాలని అనేక సార్లు కార్మికులకు తెలిపినా 680మంది కార్మికులకు గాను కేవలం 150మంది కార్మికులు మాత్రమే స్పందించి వెయ్యి రూపాయలు జేపీసీ నాయకులకు ఇవ్వడం జరిగిందని కానీ మెజార్టీ కార్మికులు డబ్బులు ఇవ్వలేదని దానికి లాయర్ ఫీజు ఇవ్వక పోవడంతో కోర్టులో కేసును నడపడం కష్టంగా మారిందని లాయర్లు బిల్ట్ కార్మికుల కేసుకు హాజరు కాక పోతున్నారని కార్మికులు అందరూ సహకరించాలని కోరినా స్పందించ లేదని ఇది జరుగుతున్న సందర్భంగా ఫిన్‌క్విస్ట్ యాజమాన్యం తో జాయింట్ కమీషనర్ అధికారి వద్ద 38కార్మికులకు ఒప్పంధం జరిగింది. ఆఒప్పంధంపై జెపీసీ నాయకులతో చర్చించి మెజార్టీ కార్మికులు కోర్టు ఫీజు ఇవ్వక పోవడంతో 10రోజుల తర్వాత కేసు నడపటం కష్టమని బావించి జేపీసీ ఏకగ్రీవ తీర్మాణంతో 480మంది కార్మికులకు మంచి జరుగుతుందని అదే విదంగా 200మందికి గ్రాడ్యుటీ రాప్పటికీ దానిని ద ృష్టిలో ఉంచుకుని వారికి కూడా ఆడబ్బులు ఇప్పించడం జరిగిందని ఫిన్‌క్విస్ట్ యాజమాన్య ంతో జేసీఎల్ వరంగల్ వద్ద జీతాలు ఇచ్చిన 2015 డిశంబర్ వరకు ఎన్‌సీఎల్‌టీ కోర్టు ద్వారా వచ్చిన మొత్తం 6.49కోట్లు కాక మరో 9కోట్ల గ్రాడ్యుటీ కొరకు ఒప్పంధం జరిగిందని ఇవి రెండూ కలిసి 15.89కోట్లు ఇవ్వడం జరిగిందని ఇందు వలన ప్రతీ కార్మికునికి రూపాయలు 1.50లక్షల నుండి 4లక్షల వరకు రెండు సార్లుగా వారి అక్కౌంట్‌లలో జమ చేయడం జరిగిందని ఇందులో 38మంది కార్మికులకు ఎక్కువ మొత్తంలో వస్తే మిగతావారికి ఇవ్వాల్సి వస్తుందని అధికారులను జేపీసీ నాయకులు తప్పుదోవ పట్టించామనేది అవాస్తవమని ఇలా కార్మికులకు అన్యాయం చేయాల్సిన అవసరం జేపీసీకి లేదని ఒప్పధం గ్రాడ్యుటీ చట్టం ప్రకారం కార్మిక శాఖ ఉన్నత అధికారుల సమక్షంలో ఇది జరిగిందని. కార్మికుల సెటిల్‌మెంట్ విషయంలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేదని కార్మికులకు తెలియజేయడం జరిగిందని ఒప్పంధం సమయంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గేట్ మీటింగ్‌కు అనుమతులు ఇవ్వలేదని వారు తెలిపారు. ఎన్‌సీఎల్‌టీ కోర్టులో కేసు నడపడం లేని పరిస్థితుల్లో ఈనిర్ణయం తీసుకోవడం జరిగిందని కార్మికులకు అందరికీ తెలిసిన విషయమని కొందరు కార్మికులు వాట్సాప్ గ్రూపుల్లో వ్యక్తిగత దూషణలకు దిగుతున్నప్పటికీ సంయమన ం పాటిస్తున్నాం మేము చేసిన ఒప్పంధం నచ్చని వారు న్యాయ పరిధిలో ప్రయత్నం చేసుకుంటున్నారు అది వారి ఇష్టమని కార్మికులు కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చని ఇక నుండి వ్యక్తి దూషనలకు పాల్పడితే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని జేపీసీ నాయకులు హెచ్చ రించారు. ఈసమావేశంలో జేపీసీ నాయకులు బండారి వెంకటేశ్వర్లు, రామిడి సురేష్, వీఆర్‌వీఎస్ఎస్ రవి మూర్తి, ఎస్‌కే.ఖుర్బాన్, వడ్లూరి రాంచందర్, మునిగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉష ఇంటర్నేషనల్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా తరగతులు

**గోవిందరావుపేట, ప్రభాతవార్త:** మండలంలోని చల్వాయి గ్రామంలో మంగళశారం శిక్షణ ప్రొడక్షన్స్ సెంటర్ మండల సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో ఉష ఇంటర్నేషనల్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ద్వారా ఉపాధి కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బీసీ వెల్ఫేర్ శాఖ నుండి శ్రీరామ్‌రెడ్డి బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో 260 మంది విద్యార్థులకు యూనిఫారాలు కుట్టడానికి మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉష ఇంటర్నేషనల్ డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ టి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఉష ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మొదటి 15 మందికి శిక్షణ ఇప్పిస్తున్నామని, ఈ శిక్షణా కాలం ముగిసిన అనంతరం మరలా కొత్త గ్రూప్‌కి శిక్షణ అందించి మహిళలకు ఉపాధి కల్పించే దిశగా ఉషా ఇంటర్నేషనల్ కంపెనీ పనిచేస్తుందని ఆయన అన్నారు. మహిళలచే కుట్టించిన దుస్తులను ములుగు జిల్లాలోని అన్ని ప్రభుత్వ బీసీ అబ్బాయిలు మరియు అమ్మాయిల ప్రభుత్వ గురుకుల పాఠశాలలకు అందజేస్తున్నామని ఏ.పి.డి బాలస్వామి తెలిపారు. వెంకటాపురంలో 54 మంది హాస్టల్ విద్యార్థులకు, గోవిందరావుపేట ప్రభుత్వ బీసీ గర్ల్స్ హాస్టల్‌లో 90 మందికి, ములుగు బీసీ హాస్టల్‌లో 18 మందికి, ఏటూరు నాగారం బీసీ హాస్టల్‌లో 94 మంది విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి నాలుగు డ్రస్సుల చొప్పున




1000 డ్రస్సులు కుట్టుటకు చల్వాయి ట్రైనింగ్ మరియు ప్రొడక్షన్ సెంటర్ మహిళలకు కుట్టు బాధ్యతలు అప్పగించారు. డ్రెస్ ఒక్కంటికి వంద రూపాయల చొప్పున మొత్తం రూ. ఒక లక్ష నాలుగు వేల విలువ గల కుట్టు కూళ్ల డ్రస్సులు కుట్టడానికి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనుమతి ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో బిపిఎం గోవింద్‌చౌహాన్, ఏపీఎం నాగేశ్వరరావు, ఉష ఇంటర్నేషనల్ ట్రైనింగ్ శిక్షణ అధికారి శ్రీదేవి. మండల సమైక్య అధ్యక్షులు ప్రశాంత కుమారి, శిళక్షణ సభ్యులు పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్య స్టడీ మెటీరియల్ విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 29 ప్రభాతవార్త :** మంచి అకాడమీక్ ప్రమాణాలతో దూరవిద్య స్టడీ మెటీరియల్ సిద్ధంగా ఉండటం అభినందనీయమని కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో సైన్స్ విభాగాల స్టడీ మెటీరియల్‌ను విడుదల చేశారు. ఐఎస్‌బీఎన్ సంఖ్యతో స్టడీ మెటీరియల్ తీసుకొని రావడం అభినందనీయం అన్నారు. సంచాలకులు ఆచార్య వి.రామచంద్రంను సంయుక్త సంచాలకులు డా.గోపినాథ్‌ను అభినందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య మామిడాల ఇస్తారి ఉన్నారు.



# ములుగు వార్త

## జీవో 317 బాధితులకు న్యాయం చేయాలి

**ములుగు, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** జీవో నెంబర్ 317 బాదితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని బాధిత ఉపాధ్యాయులు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, స్థానికత అనే పునాదుల మీద ఏర్పడిన తెలంగాణలో గత ప్రభుత్వం స్థానికతను పాతరేసి 317 జీవో పేరుతో ఉద్యోగ,ఉపాధ్యాయులను వారి కుటుంబాలకు దూరం చేస్తూ చెట్టుకొకరు పుట్టకొకరు అన్నట్టుగా విసిరేసిందని, బాధితులందరు ఏకమై గత ప్రభుత్వాన్ని గద్దె దింపడంతో తమ వంతు కృషి చేసి ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న నేటి కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రావటం జరిగిందని అందరికీ తెలుసునని బాధిత ఉద్యోగ ఉపాధ్యా యులు తెలిపారు. కాంగ్రేస్ ప్రభుత్వం కొలువుదీరి 10 నెలలు గడుస్తున్న ఉద్యోగుల కోసం అని చెప్పిన మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే 317 జీవోని రద్దు చేస్తామని చెప్పి ఇంతకాలం గడిచిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. కోటి ఆశలతో ఏర్పడిన క్యాబినేట్ సబ్ కమిటీ నెలల తరబడి చర్చలు జరిపి కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు గా ఉందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుతం తన మాట నిలబెట్టుకొని 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా 317 బాధితులు పాషా, యాదయ్య, సదన్న, సంధ్యారాణి, శ్రీను, చెన్నకేశవారావు, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశనుంచే సమాజ హిత సేవా కార్యక్రమంలో పాల్గొనాలి

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 29 ప్రభాతవార్త :** విద్యార్థి దశనుంచే సమాజ హిత సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. క్యాంపస్ కళాశాలలో బయో టెక్నాలజీ విభాగం, వ్యాయామ కళాశాలలో నూతనంగా ప్రారంభించిన జాతీయ సేవా పథకం యూనిట్‌లను ప్రారంభించారు. జాతీయ సేవా పథకం వాలంటీర్లు తమ చదువుతోపాటు సేవలలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, జాతీయ సేవా పథకం సమన్వయ అధికారి ఆచార్య ఈసం నారాయణ, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎటీబీటీ ప్రసాద్, డా.కుమారస్వామి, బయోటెక్నాలజీ విభాగ అధిపతి డా.తాడూరి శాస్త్రీ, డా.టి.రాధికతోపాటు ఆర్.మల్లికార్జునరెడ్డి, ఆచార్య వై.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## మానసిక దివ్యాంగుల పట్ల అవగాహన సదస్సు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 29 ప్రభాతవార్త :** మానసిక దివ్యాంగులపట్ల అవగాహన సదస్సు పిల్లలు తయారుచేసిన మట్టి దీపాల విక్రయ కేంద్రాన్ని కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. కేయూ క్యాంపస్‌లో మంగళవారం మానసిక దివ్యాంగుల అవగాహన సదస్సు, పిల్లలు తయారు చేసిన మట్టిదీపాల స్టాల్‌కు ముఖ్య అతిథిగా హాజరైన వీసీ ప్రారంభించి మాట్లాడుతూ మానసిక దివ్యాంగులపట్ల అవగాహన ప్రతీ ఒక్కరికి ఉండాలని, వయసుకు తగ్గట్లు పిల్లలో రావాల్సిన మానసిక పరమైన ఎదుగుదల లేకపోవడం, నాడి సంబంధిత రుగ్మతగా దీనిని భావిస్తారని చెప్పారు. కార్యక్రమంలో పాలకమండలిసభ్యులు కె.అనితారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్యపి.మల్లారెడ్డి, పాలకమండలి సభ్యులు డా.బి.రమ, మల్లికాంబ, సంస్థ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్ బంక్ నిర్వహణలో జిసిసి నిర్లక్ష్యం ఎందుకో



కాటాపురంకానీ తాడ్వాయికానీ మూడు రోజులుపాటు పని చేయడం లేదు
మళ్లీ వారం వరకు పెట్రోల్, డిజిల్ బంకులో ఉండవు
ఈ వి షయాన్ని జీసిసి పై అధికారులు పట్టించుకోరు
వారం రోజుల వరకు వినియోగదారులు ఇబ్బందులు పడాల్సిందేనా

**తాడ్వాయి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** పెట్రోల్ బంకు నిర్వహణలో జిసిసి అధికారులకు నిర్లక్ష్యం ఎందుకోనని పెట్రోల్ వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. కాటాపురంకానీ, తాడ్వాయిగానీ బంక్‌లో పెట్రోల్, డీజిల్ మూడు రోజుల వరకు లేకుండా పోతుంది. ఆ తరువాత అయిపోయిందని వర్కర్లు మూసివేస్తుంటారు. తాడ్వాయి బంక్ పరిధిలో 18 గ్రామాలకు చెందిన పెట్రోల్, డీజిల్ వినియోగదారులు ఉంటున్నారు. సోమవారం బంక్ వద్దకు వచ్చి అడిగితే అయిపోయిందని చెప్పారు. మళ్లీ ఎప్పుడు వస్తుందని అడిగితే ఆ విషయం మాకు తెలియదని తెలుపుతున్నారు. వినియోగదారులంతా పస్రకో, చిన్నబోయినపల్లి బంక్‌లకో వెళ్లాల్సి వస్తుంది. లేకపోతే స్థానికంగా తాడ్వాయిలోని వివిధ బయటషాపుల్లో కొనుక్కోవాల్సి వస్తుందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా కాటాపురంలోని పెట్రోల్, డీజిల్ విక్రయ బంక్ కూడా ప్రస్తుతం అమ్మకాలు నిలిచిపోయాయని అన్నారు.



నాలుగు రోజుల నుండి పె ట్రోల్ డీజిల్ లేదని చెప్పడంతో మోటార్ బైక్‌లు, కార్లు, ట్రాక్టర్లు వివిధ వాహనాలు వినియోగించే వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మొత్తం 35 గ్రామాలకు చెందిన వినియోగదారుల వందల సంఖ్యలో ఉంటారు. కరకగూడెం నుండి నిత్యం కారులు, బైక్‌లు, వరంగల్, ములుగు, హైదరాబాదు వంటి నగరాలకు ప్రయాణిస్తున్నారు. బంక్‌లలో డిజిల్, పెట్రోల్ లేక పోవడంతో వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ బంక్‌ను నడిపిస్తున్న జిసిసి అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ఈ రెండు బంక్‌ల నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని కోరుతున్నారు. ప్రభుత్వం తరుపున నడిచే ఈబంక్‌లను మంచిగా నడిపిస్తే ఎల్లవేళలా పెట్రోల్, డీజిల్ అమ్మకాలు జరిగి లాభాల బాటలో ఉండేదన్నారు. కానీ జిసిసి పై అధికారులు ఏనాడూ కూడా బంక్‌ల్లో పె ట్రోల్ ఉ ందా లేదా అనే విషయాన్ని తెలుసుకోకుండా ఉంటున్నారు. రెండు, పెట్రోల్ డీజిల్ బంక్‌ల్లో మూడు రోజులకే అయి పోవడం అంటే ఆశ్చర్య మేస్తుందంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి పె ట్రోల్ బంక్‌లు సక్రమంగా నడిచే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# కాలువపల్లిలో ఘనంగా కొమరం భీం వర్ధంతి ఉత్సవాలు



చైతన్య భారత్ యూత్ ఆధ్వర్యంలో భీం 84 వర్ధంతి నిర్వహణ
జల్..జంగిల్ ..జమీన్ సాధన కోసం ఉధ్యమిద్దాం
ఆదివాసీ హక్కుల వీరుడు, పోరాట యోధుడు
ఆదివాసీ హక్కులను అణచివేస్తున్న పాలక పక్షాల నిర్లక్ష్యాన్ని ఎండగట్టండి
అందరూ భీం ఆశయాల కోసం పోరాడుదాం

**తాడ్వాయి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** మండలంలోని కాలువపల్లిలో ఘనంగా కొమరం భీం వర్ధంతి ఉత్సవాలను మంగళవారం నిర్వహించారు. గ్రామస్తులంతా జెండాలు చేతబూని మెడలో కండువాలు ధరించి గ్రామంలోని బస్టాండ్ వద్ద కొమరం భీం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. చైతన్య భారత్ యూత్ ఆధ్వర్యంలో భీం 84 వర్ధంతి ఉత్సవాలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామ పెద్దలు ఈ సందర్భంగా మాట్లాడుతూ జల్... జంగిల్... జమీన్ అనే నినదాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలిసేవిధంగా చేసిందే కొమరం భీం వీరత్వమంటూ ఆయన సేవలను కొనియాడారు. అంతే కాకుండా బ్రిటీష్ ప్రభుత్వానికి



ఎదురు తిరిగి ఆదివాసీహక్కులను నిలదీసినందుకు నిజాం ప్రభుత్వం సైతం చివరి దశలో తమ హక్కులను ఇచ్చి వెళ్తున్నామని తెలపడం హర్షించదగిన విషయమని అన్నారు. తెల్ల దొరలు ఇచ్చి పోతే నల్ల దొరలు హక్కులను అణచివేస్తున్నారని దుయ్యబట్టారు. ఆదివాసీల హక్కులను అడ్డం పెట్టుకొని పాలక పక్షాల నాయకులు కపట ప్రేమను చూపిస్తూ ఆదివాసీల హక్కులను హరిస్తున్నారని అన్నారు. అంతే కాకుండా చట్టాలను అమలు చేస్తే ఖచ్చితంగా ఆదివాసీ గిరిజనులు ఏదో రకంగా బ్రతుకు దెరువు సాధించుకనే వారు అని అన్నారు. ఐటిడిఏ నెల కొల్పిప్పటికీ నిధులన్నీ పక్క దారి పడుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పఇకైనా ఆదివాసీలంతా ఏకమైన ఒక తాటిపైకి వస్తే కొమరం భీం హక్కలను సాధించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆదివాసీలు ( గ్రూప్‌లుగా విడిపోతే బలాన్ని కోల్పోయి బలహీనుల వద్దకు చేరాల్సి వస్తుందన్నారు. ఈ విషయాన్ని పెద్దలెప్పుడో యువకుల దృష్టికి తెచ్చా రన్నారు. అందరం ఐక్యంగా సంఘటితమై హక్కులు సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యాషాడపు మల్లయ్య, మాజీ సర్పంచ్‌లు సిద్ద బోయిన శ్రీనివాస్, శంకరయ్య, కుడుముల నర్సయ్య, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, గ్రామంలోని యువకులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టర్ మామిడాల ఇస్తారికి పేటెంట్

***ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 29 ప్రభాతవార్త :*** కేయూ జంతుశాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డా.మామిడాల ఇస్తారికి భారత ప్రభుత్వం, పేటెంట్ కార్యాలయం ప్రతి అనులేఖనాన్ని నిరోదించడంలో ఎక్లిప్టా అల్బా మొక్కల పాత్ర పై పేటెంట్‌ను జారీచేసింది. డా ఇస్తారి పర్యవేక్షణలో గతంలో డా.వెంకన్న లూనావత్ పీహెచ్‌డీ పూర్తిచేశారు. పీహెచ్‌డీ పరిశోధనలో భాగంగా ఈ పరిశోధన లో గావించిన ఫలితాలను అక్టోబరు 16,2022లో డా.ఇస్తారి పేటెంట్ హక్కుల కోసం భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయానికి దరఖాస్తు చేశారు. 2023లో అప్లికేషన్‌లో పొందుపరిచిన వివరాలను పరిశీలించిన అనంతరం ఈ మంగళవారం భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయం నుంచి ఈ పరిశోధనపై పేటెంట్ హక్కును పొందేందుకు అనుమతి ఇస్తున్నట్లు ఈ మెయిల్ వచ్చింది. ఈసందర్భంగా ఇస్తారిని కేయూ వీసీ ప్రొ. ప్రతాప్‌రెడ్డి తన చాంబర్‌లో పేటెంట్ సర్టిఫికెట్ అందచేస్తూ అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డితోపాటు పలువురు బోధనా బోధనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు వారిని అభినందించారు.



## నవంబర్ 6న హుండీ లెక్కింపు

***భీమదేవరపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన వీరభద్ర దేవస్థాన హుండీ లెక్కింపు ప్రకటన దేవాలయం ఈవో కిషన్ రావు విడుదల చేశారు. నవంబర్ 6న వీరభద్ర దేవస్థానంలోని హుండీలను జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ మండల అధికారుల సమక్షంలో హుండీ లెక్కింపు జరుగుననని ఈవో తెలిపారు.

# ఏటూరునాగారం వార్త

## నేతకాని కులస్తులను ఎస్సి 'ఎ' జాబితాలో చేర్చాలి

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
నేతకాని కుల హక్కుల పోరాట సంఘం



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** నేతకాని కులస్తులను ఎస్సీ 'ఎ' జాబితాలో చేర్చాలని, నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం రముందు ఎస్సీ వర్గీకరణపై ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సంఘం నాయకులు కావిరి చిన్ని కృష్ణ, కుమ్మరి చంద్రబాబుహాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేతకాని కులస్తులు సుమారు 25 లక్షల జనాభా కలిగి ఉందని, కుల గణన చేసి ప్రభుత్వం నేతకాని కులస్తులను ఎస్సీ 'ఎ' జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. బ్రిటీష్ కాలంలో బ్రిటీష్ వారు నేతకాని కులస్తులను కొండ గిరిజనులని పిలిచే వారని, అటవీ ఉత్పత్తులు తునికాకు, ఇప్పపూలు, కోపిరి చీపురులు మొదలగు అటవీ ఉత్పత్తులపై జీవనాధారం పొందే వారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జా డి భో జారావు, సమ్మయ్య, గోగు కొమరయ్య, జనగం నాగేష్, రాములు, రాజు, సారయ్య, చిన్ని, వెంకన్న, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ డిఏలు చెల్లించాలి

317 జీవోలో బాధితులకు న్యాయం చెయ్యాలి.
టియస్‌యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మరావు, జిల్లా అధ్యక్షులు పొడెం సమ్మయ్య



**వాజేడు, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** వాజేడు పెండింగ్‌లో ఉన్న డీఏలను చెల్లించాలని టియస్‌యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు ప్రభుత్వాన్ని కోరారు. వాజేడు మండలంలో సభ్యత్వ నమోదులో భాగంగా నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను కలిసి సభ్యత్వాన్ని స్వీకరించి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం టియస్‌యుటియఫ్ కృషి చేస్తుందని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ సందర్భంగా సమ్మారావు మాట్లాడుతూ గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఉద్యోగులకు చెల్లించాల్సిన డి.ఎ.లను పెండింగ్‌లో పెట్టి కానుకలుగా ఇస్తుందన్నారు. తక్షణమే మొత్తం డిఎలు చెల్లించి న్యాయం చెయ్యాలి అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పొడెం సమ్మయ్య మాట్లాడుతూ 317 జివో ద్వారా స్థానికత కోల్పోయిన ఉద్యోగులకు స్థానికత ఆధారంగా స్వంత జిల్లాలకు పంపాలని కోరారు. సీనియారిటీ ఆధారంగా ఉద్యోగుల విభజన చెయ్యడం మూలాన జూనియర్ ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని, ఉపాధ్యాయులు కుటుంబాలకు దూరంగా ఉంటూ మానసిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టిన విధంగా 317 జీవోలో జిల్లాలు మారిన ఉపాధ్యాయులకు స్వంత జిల్లాకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియస్‌యుటియఫ్ జిల్లా కార్యదర్శి కొండా చెంచయ్య, కోశాధికారి ములుకల వెంకటస్వామి, మండల అధ్యక్షుడు వాసం సుదేష్, పావురాల శ్రీనివాస్ కుమార్ బాబు, రాజేష్‌లు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియలో ఎన్యూమరేటర్లు ఖచ్చితంగా శిక్షణ పొంది ఉండాలి..

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్రంగా ఇంటింటి సర్వేను నిర్వహించడానికి ఎన్యుమరేటర్లు ఖచ్చితమైన శిక్షణను పొంది ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో సామాజిక ఆర్థిక సర్వే నిర్వహణలో సూపర్ వైజర్లు, నోడల్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సర్వే నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ మొదటి వారంలో ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వే చేపట్టబోతున్న సందర్భంగా సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు శిక్షణ పొంది నిష్ణాతులు కావాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుటుంబాల సమగ్ర సమాచార సేకరణ చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేదవారికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక,రాజకీయ, కులాల వారిగా సర్వేలో వివరాలు నమోదులు చేయాలని తెలిపారు. నిర్వహణకు పదిమంది ఎన్యూమరేట్లను పర్యవేక్షణ చేసేందుకు ఒక సూపర్ వైజర్‌ను నియమించడం జరిగిందని అన్నారు. సర్వే నిర్వహణలో మండల ప్రత్యేక అధికారి మండల నోడల్ అధికారిగా వ్యవహారిస్తారని పేర్కొన్నారు. గ్రామంలోని 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్నుఉ నియమించనున్నట్లు తెలిపారు. ఇంటి నెంబరు ఆధారంగా సర్వే ఉంటుందని, శివారు గ్రామాలు ఉంటే ప్రత్యేకంగా నెంబర్ కేటాయించాలని తెలిపారు. సర్వేపై ప్రభుత్వం త్వరలోనే ఫారాలను ప్రకటిస్తుందని తెలిపారు. ఎన్యూమరేటర్లు తు.చ తప్పక ప్రతి ఇంటికి వెళ్ళి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందని అన్నారు. ఆధార్ కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలన్నారు. సర్వే ప్రక్రియలో సూపర్ వైజర్స్ పదిశాతం కచ్చితంగా తనిఖీ చేయాలని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. నవంబర్ 6వ తేది నుండి సర్వే మొదలవుతుందని, మండలాల వారిగా ఎన్యూమరేటర్లుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 2వ తేదిన మండల వారీగా ఎన్యూమరేటర్లుకు శిక్షణ ఏర్పాటు చేయాలని, 3,4 తేదిల్లో గ్రామపంచాయతీ, మున్సిపల్ రిజిస్టర్స్ ప్రకారం ఇండ్ల జాబితా తయారు చేయాలని తెలిపారు. నమోదులో జిల్లా కోడ్, మండల కోడ్, ఎన్యూమరేషన్ నెంబర్స్ ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎన్యూమరేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని సబ్ కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ, సిపిఓ, ఆర్డిఓలతో కలిసి కోర్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. ఎంపీడీవోలు ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు రిపోర్డు ఇవ్వాలని సూచించారు. సర్వే అనంతరం వివరాలను డేటా ఎంట్రీ చేసేందుకు డేటా ఎంట్రీ ఆపరేటర్లును ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్‌లోని అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, నిర్దేశించిన లక్ష్యం మేర బ్లాకు మించితే అదనపు ఎన్యూమరేషన్ బ్లాకులుగా కేటామించి నమోదులు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాక్‌లో ప్రతి కుటుంబాన్ని క్రమ పద్దతిలో జాబితా తయారు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్యను నిర్ధారించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించి.ల్(ఇంటి నంబరు, ఇంటి యజమాని పేరు వంటి వివరాలు) ఫారంలో నమోదు చేయాలని సూచించారు. సర్వే పూర్తి అయిన తదుపరి వివరాలు నింపిన స్టిక్కర్‌ని ఇంటి గోడపై అతికించాలన్నారు. సర్వే నిర్వహణ ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు సర్వేలో ప్రజలతో గౌరవంగా, హుందాగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సర్వే యొక్క ప్రధాన ఉద్దేశంపై ప్రజలకి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. తయారు చేయబడిన ప్రశ్నావళిని ఉపయోగించి సమాచారాన్ని సేకరించాలని, ప్రతి ఇంటి నుండి స్పష్టత కల్గిన ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. సూపర్వైజర్‌లు ఫీల్డ్ ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని, ఏదేని సందేహాలు వస్తే వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, సిపిఓ బాబురావు, సంక్షేమ అధికారి చిన్నయ్య, ఆర్డీవో మంగిలాల్, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

## -వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి

*మహబూబాబాద్,అక్టోబర్29,ప్రభాతవార్త:*

రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ నవంబర్ 6నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిణ జరుగుతుందన్నారు. సర్వే షెడ్యూల్‌పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరిస్తారన్నారు. ప్రజాప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనలతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందన్నారు. ఈసర్వే లక్షలాది మంది జీవితాల్లో మార్పు తీసుకొస్తుందని అధికారులు వివరాలను సేకరించడంలో జాగ్రత్తలు పాటిం చాలన్నారు. 150కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబి మ్యాప్‌లను అప్‌డేట్ చేయాలని, ఎన్యుమరేటర్‌కు నిర్ధిష్టమైన బ్లాక్ కేటాయించాలని, 10ఈబి బ్లాక్‌లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్‌వైజర్ ఉండాలని, సూపర్‌వైజర్ 10శాతం ఇండ్లను ర్యాండంగా ఎంచుకొని డేటా వివరాలను తనిఖీ చేయాలని తెలిపారు. ప్రతి మండలానికి ఒక జిల్లాస్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్దస్థాయి సర్వేలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్‌లను గుర్తించాలన్నారు. సర్వేలో నింపిన ఫారాలు జాగ్రత్తగా భద్రపరుచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టిపరిస్థితుల్లో పంచుకోకూడదని అన్నారు. రోజువారి పురోగతిని సాయంత్రం 6గంటల కల్లా జిల్లా వారిగా తెలియజేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్‌టోప్పో, డేవిడ్, జెడ్పీసీఈవో పురుషోత్తం, డిప్యూటి జెడ్పి నర్మద, హరిప్రసాద్, వెంకటేశ్వర్లు, డిఎవో విజయనిర్మల, డిహెచ్‌ఓ మరియన్న, కమీషనర్లు శాంతకుమార్, రవీందర్, వెంకటస్వామి, నరేష్‌రెడ్డి, శ్రీనివాస్, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.



# బంతికి భలే గిరాకి

## స్వల్ప పెట్టుబడి అధిక లాభం

## ఉద్యాన పంటలపైన యువ రైతుల ఆసక్తి

*భీమదేవరపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

రైతులు అధిక పెట్టుబడులతో అప్పుల పాలవుతున్న తరుణలో బంతి బలే గిరాకీగా మారింది. యువ రైతులు ఆధునిక ప్రపంచంలో అతి తక్కువ పెట్టుబడి పెట్టి అధిక లాభాలు అర్జించేందుకు ఉద్యానవన పంటల వైపుకు ఆసక్తి చూపడం ఆసక్తి నెలకొంది. భీమదేవరపల్లి మండల పరిధిలోని గ్రామాచీలలో ఎకరం కమర్షియల్ పంటలకు అయ్యే ఖర్చు కంటే 10 గుంటల సాగు భూమిలో ఉద్యాన పంటల ద్వారా అంతే లాభాన్ని పొందవచ్చునని యువ రైతులు నిరూపిస్తూన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగతో పాటు దీపావళి సంక్రాంతి పండుగల సమయంలో బంతికి భలే గిరాకి గమనించిన యువ రైతులు మార్కెట్లో మేలు రకాలైన బంతి మొక్కలను సేకరించి అతి తక్కువ సాగు స్థలంలో సాగు చేసినప్పుడు అయ్యే ఖర్చు చాలా తక్కువ అని కూలీల బెడద లేకుండానే కుటుంబ సభ్యులు బంతిని సాగు చేసే పనులు తేలికగా చేసుకోవచ్చని రైతులు తెలిపారు. హిందూ సంప్రదాయ పండుగలకు కాకుండా గృహ ప్రవేశాలకు పెళ్లిళ్లకు నూతన వాహనాలను కొనుగోలు చేసినప్పుడు సంవత్సరం పొడుగునా బంతికి భలే గిరాకి ఉంటుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కమర్షియల్ పంటల కష్టాల కంటే బంతి ఆర్థికంగా బతికిస్తుందని యువ రైతులు ధీమా వ్యక్తం చేశారు.



# పిచ్చి కుక్క స్వైర్య విహారం

## పది మందిపై దాడి

## భయాందోళనలో గ్రామస్తులు

*పరకాల,ప్రభాతవార్త:*

పిచ్చి కుక్క స్వైర్య విహారం చేసి అరగంట వ్యవదిలోనే 10 మందిని తీవ్రంగా గాయపర్చిన సంఘటన మంగళవారం పరకాల పట్టణంలో చోటు చేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం తొలుత ఒక పిచ్చి కుక్క మున్సిపల్ విలీన సితారాంపూర్ గ్రామంలో సంచరిస్తూ కంటికి కనపడిన వారందరిని దాడి చేసి తీవ్రంగా గాయపర్చింది.ఆ తరువాత వెంటనే బస్ డిపో వద్ద నడుచుకుంటూ వెళుతున్న వాహనాలపై వెళుతున్న వ్యవసాయ పొలాలకు వెళుతున్న వారిపై,మహిళలపై దాడి చేసి 10 మందిని గాయప రిచింది.గాయపడ్డ వారిని పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు.కుక్కలు ప్రజలు బెంబేలెత్తిస్తున్నాయి.కుక్కలను నియంత్రణ చేయకపోవడంతో పరకాల పట్టణంలో పిచ్చి కుక్కలు స్వైర్య విహారం చేస్తూ అరగంట సమయంలోనే 10 మందిని పిచ్చి కుక్క గాయపర్చింది.అనంతరం పట్టణ ప్రజలు పిచ్చికుక్కను హతమార్చారు.పట్టణంలో కుక్కల బెడద ఎక్కువై దందని వాటిని అరికట్టాలని సంబందిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

**పేరుకే 30 పడకల ఆసుపత్రి**

పరకాల ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా చేశామని,చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రులకు పోకూడదని చెపుతున్న అధికారులు ఇందలులో కనీస సౌకర్యాలు,మందుల కొరత విషయంలో నిర్లక్ష్యం వీడడం లేదు.మంగలవారం పిచ్చికుక్క దాడిలో గాయపడ్డ వారికి చికిత్స చేసే మందులు లేకపోవడంత సిగ్గు చేటయిన విషయంఅని పుర ప్రజలు వాపోతున్నారు.పిచ్చి కుక్కల స్వైర్య విహారం ఉంటుందన్న విషయం తెలిసినా అధికారలు ముందు జాగ్రత్త చర్యగా మందులు తెప్పించకపోవడం దారుణమని వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బీసీ సమస్యలపై రేపు నిరసన దీక్ష

*బాలసముద్రం,అక్టోబరు 29,ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం చేపటిన్టన సమగ్ర కుల జనగణనపై స్పష్టత కోరుతూ బహుజన వర్గాలకు తీవ్ర నష్టం చేస్తున్న ఈడబ్ల్యుఎస్ రద్దు, జీఓ 29 రద్దు కోరుతూ బుధవారం (నేడు) హన్మకొండ జిల్లా కేంద్రం జయశంకర్ పార్కు, ధర్నాచౌక్ వద్ద ఒక్క రోజు నిరసన దీక్షకు బహుజన సంఘాలు, కుల సంఘాలు, అగ్రవర్ణ పేదలు, ప్రగతిశీలవాదులు మేధావులు, విద్యార్థులు మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ పూలే యువజన సంఘాల కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు బీసీ కమీషన్ చేపడుతున్న సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బహిరంగ విచారణను స్వాగతిస్తూనే సరైన విధి విధానాలు ప్రకటించి బహిరంగ విచారణ చేపట్టాలని బీసీ సమాజం డిమాండ్ చేస్తుందని, సమగ్ర కుల జనగణనపై స్పష్టమైన విధివిధానాలతో బహిరంగ విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. బహుజన వర్గాలను తీవ్ర నష్టం చేసే జీఓ 29ను తెలంగాణ ప్రభుత్వం రద్దు చేయాలని, దేశ వ్యాప్తంగా బహుజన వర్గాలకు తీవ్ర నష్టం చేస్తున్న ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను కేంద్ర పభుత్వం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

*పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా ప్రాణాలు కోల్పోకుండా ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు సక్రమంగా లేకపోవడం, సైన్ బోర్డులు అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల అక్కడక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సంబంధిత ఇంజనీరింగ్ శాఖలు అలాంటి ప్రదేశాలు గుర్తించి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసు, రవాణా శాఖలు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పట్టణాల్లో సరైన పార్కింగ్ స్థలాలు లేక రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారని, మున్సిపల్ అధికారులు పార్కింగ్ స్థలాలు గుర్తించాలన్నారు. గత సమావేశంలో గుర్తించిన 17 బ్లాక్ స్పాట్లపై తీసుకున్న చర్యలపై సమీక్షించారు. గతంలో బ్లాక్ స్పాట్లను గుర్తించిన 17 పనుల్లో 15 పనులు పూర్తి చేశారని, మిగతా పనులు త్వరలోనే పూర్తి చేయాలన్నారు. యువత ట్రిబుల్ బైక్ డ్రైవింగ్ చేస్తున్నారని, ఓవర్ టేక్ డ్రైవింగ్ చేయకుండా కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. హైవే రోడ్లపైన స్పీడ్ బ్రేకర్స్, అలాగే మూలమలుపు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించాలన్నారు. టూ వీలర్‌పై వెళ్లేందుకు రోడ్డుకు ఇరువైపులా మార్పును తరుచూ పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



ఫోర్‌లైన్ రోడ్లు ఉన్న చోల ప్రజలకు ఇబ్బంది కలగకుండా క్యాష్ బేరియర్స్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వాహనాల వేగాన్ని నియంత్రించుటకు డబుల్స్ స్ట్రిక్స్‌ను ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు.

18 సంవత్సరాల లోపు పిల్లలు డ్రైవింగ్ చేయకుండా చూడాలని, హైవేల్లో చీకటి వల్ల ప్రమాదాలు జరగకుండా సరైన లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డిసిపి రవీందర్ మాట్లాడుతూ మామునూరు ఎయిర్‌పోర్టు హైవే ప్రాంతంలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నందున స్పీడ్ బ్రేకర్లతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్, ఆర్అండ్‌బి అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి జ్ఞానేశ్వర్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా సతీష్, ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు రోడ్డు సేఫ్టీ హైదరాబాద్ రవి, టిజిఆర్టీటిసి డిఎం మోహన్‌రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌లతో నష్టపోయి దొంగగా మారిన వ్యక్తి అరెస్టు

*హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త :*

బెట్టింగ్ యాప్‌ల కారణంగా నష్టపోయి చివరికి చోరీలకు పాల్పడుతున్న దొంగను సిసిఎస్, కేయూసీ పోలీసులు సంయుక్తంగా కలిసి మంగళవారం అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నిందితుడి నుండి పోలీసులు సుమారు రూ.28 లక్షల 50 వేల రూపాయల విలువ గల 334 గ్రాముల బంగారం, ఒక కిలో 640 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.13వేల నగదు, ఒక ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్, చోరీలకు ఉపయోగించే పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ కొండపల్లి ధర్మరాజు వయస్సు (30), రాయపర్తి వరంగల్ జిల్లా ప్రస్తుతం హనుకొండ సుబేదారి పోస్టల్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. నిందితుడు ధర్మరాజు డిగ్రీ పూర్తి చేసి కొద్దికాలం క్రితం రాయపర్తి మండలకేంద్రంలో బిర్యానీ సెంటర్ నిర్వహించి నష్టపోవడంతో హన్మకొండ పోస్టల్ కాలనీలో విద్యార్థినంటూ కిరాయి ఇంటిలో మకాం మార్చాడు. నష్టపోయిన డబ్బును తిరిగి పొందేందుకు గాను నిందితుడు వివిధ మార్గాల్లో వ్యక్తిగత రుణాలు తీసుకుని ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడటం ద్వారా నిందితుడు నష్టపోయి తీసుకున్న రుణాలకు వాయిదాలు చెల్లించలేక పూర్తిగా అప్పులపాలయ్యాడు. దీనితో నిందితుడు తన అప్పులను తీర్చడంతో పాటు సులభంగా డబ్బు సంపాదించాలనుకుని దొంగతనాల మార్గాన్ని ఎంచుకొని దొంగగా మారాడు. ఇందుకోసం నిందితుడు చోరీలు చేసేందుకు సాధనాలను సమకూర్చుకోవడంతో పాటు తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ పగటి సమయాల్లో తాళం వేసి వున్న ఇండ్లను గుర్తించి రాత్రి సమయాల్లో నిందితుడు తాళం వేసివున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడేవాడు. ఇదేరీతిలో నిందితుడు వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మొత్తం 17 చోరీలకు పాల్పడగా ఇందులో కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో 8, హన్మకొండ, హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ల పరిధిలో 2 చొప్పున, అలాగే సుబేదారి, సంగెం, ఘన్‌పూర్, పాలకుర్తి, దేవరుప్పల పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున చోరీలకు పాల్పడ్డాడు. ఈ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దర్యాప్తులో భాగంగా పోలీసులు తమ వద్ద ఉన్న ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుని నిందితుడిని గుర్తించడంతో పాటు అతనిపై నిఘా పెట్టారు. మంగళవారం నిందితుడు తాను చోరీ చేసిన సొత్తు అమ్మేందుకు వాహనంపై కేయూసీ వైపు వస్తున్నట్లుగా పోలీసులకు పక్కా సమాచారం రావడంతో సీసీఎస్, కేయూసీ పోలీసులు సంయుక్తంగా కేయూ క్రాస్‌లో వాహన తనిఖీల్లో నిందితుడిని పోలీసులు పట్టుపడడంతో పోలీసులు విచారణ నిందితుడు పాల్పడిన నేరాలను అంగీకరించగా నిందితుడు నుండి పోలీసులు చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకొని దొంగ సొత్తును రికవరీ చేయడంలో ప్రతిభ కనబర్చిన సెంట్రల్ జోన్ డీసీపీ సలీమా, అదనపు డీసీపీ రవి, క్రైమ్ ఏసీపీ భోజ రాజు, హన్మకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీసీఎస్ ఇన్స్‌పెక్టర్లు బాలాజీ, వరప్రసాద్, రఘు, శివకుమార్, కేయూసీ ఇన్స్‌పెక్టర్ రవికుమార్, ఎఎఓ సల్మాన్‌పాషా, సీసీఎస్ ఏఎస్సై శివకుమార్, హెడ్‌కానిస్టేబుల్ నజీం అహ్మద్, జంపయ్య, కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, మధూకర్, రాములు, వెంకన్న, కేయూసీ క్రైమ్ టీంలను వరంగల్ పోలీస్ కమీషనర్ అభినందించారు.









# మంత్రిని విమర్శించే నైతికత బిఆర్ఎస్ నేతలకు లేదు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొగులూరి రాజు

*వేలేరు,అక్టోబరు 29, ప్రభాతవార్త :*

హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే నైతికత బిఆర్ఎస్ పార్టీ నేతలకు లేదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు అన్నారు. మంగళవారం ముల్కనూరులోని వెంకటసాయి గార్డెన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సతీష్‌బాబు మంత్రి పొన్నంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి గానీ ప్రజల సంక్షేమం కోసం గానీ ఏ ఒక్కరోజు కూడా అసెంబ్లీలో మాట్లాడని మాజీ ఎమ్మెల్యే ఈ రోజు ప్రజాబలంతో గెలుపొంది వారి సంక్షేమం కోసం పాటుపడుతున్న మంత్రి పొన్నంపై విమర్శలు చేయడాన్ని ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు.



హుస్నాబాద్ నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యేకు దక్కుతుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం 50సంవత్సరాల క్రితం కట్టిన నీటి ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరకుండా సేవలందిస్తున్నాయని, అదే బిఆర్ఎస్ హయాంలో కట్టిన సాగునీటి ప్రాజెక్టులు నీటిలో కుంగిపోయి ప్రజాధనం దుర్వినియోగం అయిందని ఆయన విమర్శించారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సమస్యలపై వారి అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతున్న మంత్రి పొన్నం అసంపూర్తిగా నిర్మాణమైనటువంటి గౌరవెల్లి ప్రాజెక్టు కోసం రూ.400 కోట్ల రూపాయలు నిధులను తీసుకువచ్చిన ఘనత మంత్రి పొన్నంకే దక్కిందన్నారు. అదే విధంగా రాష్ట్రంలో మూడు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు కాగా అందులో హుస్నాబాద్ నియోజకవర్గ విద్యార్థినీ, విద్యార్థుల కోసం ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వరిధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతుందని రైతులకు మేలు జరిగే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్నిగ్రామాలలో నీటి ఎద్దడి నివారణ కోసం మంత్రి చొరవతో ఎటువంటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ విధంగా అన్ని రంగాలలో ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్న మంత్రిపై విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆదరి రవి, నరేందర్‌గౌడ్, గజ్జల సురేష్, గుడికందుల రాజు, మాదుగుల వీరస్వామి, పోచంపల్లి రాజిరెడ్డి, మీస మహేష్, దస్తరి కిషోర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ లెవల్ క్రీడలు ప్రారంభం

## జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలు ప్రారంభించిన పీవో

*ఏటూర్‌నాగారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని కొమరం భీం స్టేడియంలో జోనల్ లెవల్ క్రీడలను స్థానిక ఐటిడిఏ పీవో చిత్రా మిశ్రా ఐఎఎస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మంగళవారం నిర్వహించిన ఈ క్రీడల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు మరియు సవతి గృహాల విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అండర్ -17 బాలికల విభాగంలో వాలీబాల్ క్రీడల్లో ములుగు, మహబూబాబాద్, ఏటూర్‌నాగారంలు, మరియు బాలురు అండర్ - 17 బాలు విభాగం వాలీబాల్ వాలీబాల్ క్రీడల్లో కొత్తగూడ, ములుగు, వరంగల్‌లు మరియు బాలురు అండర్ -17 విభాగం కబడ్డీ క్రీడల్లో కొత్తగూడ, మహబూబాబాద్ వరంగల్, ఏటూర్‌నాగారంలు మరియు బాలురు అండర్ -17 విభాగంలోని ఖో .. ఖో క్రీడల్లో ములుగు, భూపాలపల్లి, ఏటూర్‌నాగారం, కొత్తగూడ క్రీడా కారులు విజేతలుగా నిలిచారు.

నేడు జరగనున్న జోనల్ లెవల్ క్రీడల్లో విజేతలుగా నిలిచిన క్రీడా కారులు నవంబర్ 5, 6, 7వ తేదీల్లో ఉట్నూరులో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని సంబంధిత అధికారులు తెలిపారు.

# సర్వే నమోదులో అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు నమోదులో పొరపాట్లకు తావివ్వరాదని, పటిష్టంగా చేపట్టేందుకు పూర్తిస్థాయిలో శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే వివరాల నమోదుపై అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా మాస్టర్ ట్రైనర్స్‌తో మండలస్థాయి ట్రైనర్స్‌కి విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల



30వ తేదిన సర్వేపై మండలస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సర్వేను చేపట్టే విధానంపైన ఎన్యుమరేటర్‌లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాకోడ్‌తోపాటు మండలం గ్రామపంచాయతీ, హాబిటేషన్ కోడ్‌లను తప్పక నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్‌లలోని అన్నికుటుంబాలను ఖచ్చితంగా నమోదు అయ్యేలా చూడాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి కె.రాము, ఈడీఎం గౌతమ్, డీసీఈబీ మాస్టర్ ట్రైనర్ రామరాజు, మండల మాస్టర్ ట్రైనర్‌లు పాల్గొన్నారు.




## అగ్నిప్రమాదానికి గురైన బాధితులకు అండగా ఉంటా

**- డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*జనగామ టౌన్, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలో అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన షాపింగ్‌మాల్స్‌ను జనగామ డీసీసీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ప్రమాదానికి గురైన శ్రీలక్ష్మీ, విజయ షాపింగ్‌మాల్స్, ఆర్ఎస్ బ్రదర్స్ బట్టల దుకాణం యజమానుల బాధితులను పరామర్శించారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో షాపింగ్‌మాల్స్, బట్టల దుకాణం దగ్ధమై కోట్లరూపాయల నష్టం వాటిల్లడం దురదృష్టకరమని, వారికి అండగా ఉంటానని తెలిపారు. ప్రభుత్వంతో మాట్లాడి నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తానని ఆయన వారికి తెలియచేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట తహసీల్దార్‌గా ప్రకాష్‌రావు

*బచ్చన్నపేట, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట మండల తహసీల్దార్‌గా ఎన్‌టీ. ప్రకాష్‌రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో డీఏవోగా విధులు నిర్వహించి బదిలీపై బచ్చన్నపేట తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. బచ్చన్నపేట తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన మహిపాల్‌రెడ్డి దేవరుప్పుల మండల తహసీల్దార్‌గా బదిలీ అయ్యారు.

## బాణసంచా దుకాణదారులు నిబంధనలు పాటించాలి

*రఘునాథపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త :* రానున్న దీపావళి సందర్భంగా బాణసంచా దుకాణదారులు తప్పనిసరిగా సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులు తీసుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంట్లో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు పిల్లలకు తల్లిదండ్రులు




సూచనలు ఇవ్వాలన్నారు. జనగామ రూరల్ సర్కిల్ పరిధిలోని రఘునాథపల్లి, లింగాలఘణపురం, చిల్పూరు మండలాల్లో దీపావళి సందర్భంగా చట్టానికి వ్యతిరేకంగా ఎవరైనా అనుమతి లేకుండా బాణసంచా ఇండ్లలో షాపులలో జనసముదాయాల మధ్య గోదాములలో నిల్వచేసినా లేదా లైసెన్స్ లేకుండా అనధికార విక్రయాలు జరిపినా అదేవిధంగా బాణసంచా విక్రయించే దుకాణ దారులు పోలీసుల సూచనలు, నియమ నిబంధనలను పాటించకపోయినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, లైసెన్స్ కలిగిన వారు దీపావళి సామాగ్రి ఉన్న ప్రదేశాలలో ఫైర్ సేఫ్టీ ఖచ్చితంగా పాటించాలని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తప్పవన్నారు.

## భాస్కర్ కుటుంబానికి అండగా బీఆర్ఎస్‌పార్టీ

*రఘునాథపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త :* మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పారపు భాస్కర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా మంగళవారం మాజీ మంత్రి డా.టి.రాజయ్య శ్రీమన్నారాయణపురంలోని వారి నివాసంకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి బీఆర్ఎస్‌పార్టీ తరుపున రూ.పదివేలు ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తప్పరా భాస్కర్, కుటుంబానికి బీఆర్ఎస్‌పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, మండలపార్టీ కన్వీనర్, ముసిపట్ల విజయ్, తిప్పారపు బాబు కొర్ర రాజేందర్‌నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## వీహెచ్‌పీ జిల్లాప్రధాన కార్యదర్శిగా డా.మోహనకృష్ణ భార్గవ

*జనగామ, అక్టోబరు 29 ప్రభాతవార్త :* భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఐదుజిల్లాల కార్యవర్గ ముఖ్య పదాధికారులతో నందాల చందర్‌బాబు అధ్యక్షతన వరంగల్ విభాగ్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షులు బొజ్జనపల్లి నరసింహామూర్తి ముఖ్య అతిథిగా, భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్‌గా శివరాములు అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, సామాజిక కవి, రచయిత డా.ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవ ను జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం చేశారు. ఈసందర్భంగా రాష అధ్యక్షులు నరసింహామూర్తి మాట్లాడుతూ విశ్వశాంతి, ధర్మపరిరక్షణ, హిందూజాగృతి, ఆధ్యాత్మిక ధార్మిక చైతన్యం, ఏకతా సత్సంగం, సేవా సంస్కరణ వంటి అనేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించే ప్రపంచస్థాయి సంస్థ విశ్వహిందు పరిషత్ కుటుంబంలోకి మోహనకృష్ణకు కాషాయ కండువా కప్పి స్వాగతం పలికారు. మోహనకృష్ణ తనదైన రచనలు, ఆధ్యాత్మిక చైతన్య కార్యక్రమాలు, పటిష్టమైన సంఘ నిర్మాణ శైలి, వ్యక్తినిర్మాణం, వ్యవస్థలో చైతన్యం తీసుకరాగల సామర్థ్యం అనేక రంగాలలో నిష్ణాతులైన తీరు ఈపదవికి సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వాసం కలిగించిందని, ఉన్నత విద్యావంతులైన వారు సమాజంలో ఆధ్యాత్మిక ధార్మికచైతన్యం తీసుకవచ్చేందుకు కృషిచేయాల్సిందిగా కోరుతూ అభినందించారు. అనంతరం మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో ఈ బాధ్యతలు అప్పగించిన విహెచ్‌పీ రాష్ట్ర, క్షేత్ర విభాగ్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జయపాల్‌రెడ్డి, దేవరావ్, ప్రధానకార్యదర్శులు, పదాధికారులు పాల్గొని మోహనకృష్ణకు అభినందనలు తెలియచేశారు.

## అనుమతులు లేకుండా బానాసంచా అమ్మినవారిపై చట్టరిత్యాచర్యలు

*పాలకుర్తి, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో దీపావళి పండుగను పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని దుకాణదారులు ఎవరూ కూడా అనుమతి లేకుండా బాణాసంచా విక్రయించరాదని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి గల దుకాణదారులు చట్టంలో పేర్కొన్న విధంగా ఫైర్ సంబంధిత శాఖల అన్నిరకాల అనుమతులు తీసుకోవాలని, అనుమతిలో పేర్కొన్న విధంగా అన్నిరకాల ఫైర్ సేఫ్టీ పద్ధతులు, పరికరాలు ఉండేవిధంగా చూసుకోవాలని, ఎవరైనాదుకాణ దారులు అనుమతి లేకుండా బాణాసంచా నిలువ చేసినా, విక్రయించినా వారిపై చట్టరిత్యా చర్య తీసుకోబడునని, బాణాసంచా నిల్వ, అనుమతి లేకుండా అమ్మేవారి వివరాలు ఉంటే వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా పెట్రోల్‌బంకు యజమానులను పిలిపించి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా పాటించాలని అన్నారు. ముఖ్యంగా వాహనదారులకు వాహనాలలో పెట్రోల్‌నింపాలని ఖాళీ సీసాలలో పెట్రోల్ డీజిల్ నింపకూడదన్నారు. సీసీకెమెరాలు పనిచేసే విధంగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు పవన్‌కుమార్, సృజన్‌కుమార్, లింగారెడ్డి, పోలీసు సిబ్బంది దుకాణ యజమానులు, పెట్రోల్‌బంక్ యజమానులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్ తనిఖీచేసిన ఏసీపీ పార్థసారథి

*బచ్చన్నపేట, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్‌ను జనగామ ఏసీపీ పి.పార్థసారథి మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఏసీపీ పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను, పోలీసు సిబ్బంది కిట్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులు, రౌడీషీటర్లు, రోడ్‌ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించడం, కోర్టు పరిధిలో ఉన్న కేసులు తదితర విషయాల గురించి మాట్లాడారు. కార్యక్రమంలో నర్మెట సీఐ ఎం.అబ్బయ్య, ఎస్ఐ ఎస్‌కె.హమీద్, హెడ్‌కానిస్టేబుల్ బి.నర్సిరెడ్డి, కానిస్టేబుళ్లు ఎండి.జమాలుద్దిన్, ఎన్.రాకేష్, వై.శ్రీనివాస్‌రెడ్డి, కె.సత్యనారాయణ, మహిళ కానిస్టేబుళ్ పి.విద్యాలక్ష్మీ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు తుమ్మబాల విద్యార్థులు

*బచ్చన్నపేట, అక్టోబరు 29 ప్రభాతవార్త :* జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ సెలక్షన్స్ జనగామ జిల్లాలో ఈనెల 17న సాఫ్ట్‌బాల్ సెక్రటరీ భగత్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సెలక్షన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా బచ్చన్నపేట మండలం మొండికుంట స్టేజీవద్దగల బిషప్ తుమ్మబాల హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎం.వరుణ్, డి.సాహిత్‌రెడ్డి, బాలికల విభాగంలో డి.గ్రీష్మ ఎంపికయ్యారు. వీరు వచ్చేనెల నవంబరు 2వ తేదిన మెదక్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొననున్నారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్ఎం వై.బాల, క్రీడా ఉపాధ్యాయుడు ఎం.ప్రేమ్‌చంద్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



# మహిళలను ఆర్ధికంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**స్వయం సహకార సంఘాలకు ఐదున్నర కోట్లు వడ్డీ లేని రుణం అందించిన ఎమ్మెల్యే**

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి వారి యొక్క ఆర్థిక పురోగతికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతనందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు ఐదున్నర కోట్ల రూపాయల చెక్కులను అందించారు. స్వయం సహకార సంఘాలకు కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో నర్సంపేట మండలంలోని 11 గ్రామాలకు గాను 55 గ్రూపులకు ఐదున్నర కోట్ల రూపాయలు కుటీర




పరిశ్రమలు ఇతర పరిశ్రమలకు గాను మహిళా సాధికారత కొరకు అందజేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల సహకారంతో తీసుకునే వడ్డీలేని రుణాలను పూర్తి స్థాయిలో సద్వినియోగపరుచుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని గ్రామాలలో ఇంటి పరిసరాలలో కూరగాయాల చెట్లు పెట్టడం కోళ్ళు, మేకల పెంపకం, పాల ఉత్పత్తులు చేయడం ద్వారా గ్రామాలు ఆర్థికంగా ఎదుగుతాయని, మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ పాలసీలు చేసుకోవాలని సంవత్సర కాలం పాటు చేసిన కష్టంతో వచ్చిన డబ్బు ఒక్క రోజు అనారోగ్యంతో పోతుందని అందువల్ల ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 20 రూపాయలతో ఆరోగ్యాన్ని రక్షించుకోవడం కోసం హెల్త్ పాలసీలు తీసుకోవడం ద్వారా కుటుంబంలో ఆర్థికంగా చికితి పోకుండా ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కెనరా బ్యాంక్ ఆర్ఎం మాధవి, డీఎం శ్రీనివాస్, స్థానిక ఎంపిడివో శ్రీనివాస్, డీఆర్డీఏ అడీషనల్ పీడీ రేణుక, ఐకేపీ ఏపీఎం మహేందర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు వీణ, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, వేముల సాంబయ్యగౌడ్, ఎలకంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## రైతాంగానికి ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి

*నెక్కొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త*




రైతాంగానికి ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి అని ఏఐటీఎస్ ఆధ్వర్యంలో నెక్కొండ మండల తాసీల్దార్‌కి వినతిపత్రం అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన హామీలలో రైతు పండించిన వరి పంటకు 500బోనస్ కల్పిస్తానన్న హామీని తక్షణమే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు కత్తుల కొమురయ్య అన్నారు. మంగళవారం తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ కుల డిమాండ్లతో కూడిన వినతిపత్రం ప్రతినిధి బృందం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు పండించిన పంటకు ప్రతి క్వింటాకు బోనస్ ఇచ్చానని హామిని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా 50. శాతం అమలు కాని రెండు లక్షల రైతు పంట రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలని కోరుతూ పండించిన పంటలను మధ్య దళారుల ద్వారా కాకుండా ప్రభుత్వ రంగ సంస్థచే కొనుగోలు చేయాలని దళారుల భారిన పడకుండా రైతన్నను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. రోతు భరోసా చిన్న సన్న రైతులకు ఇస్తున్న వారిని ప్రోత్సహించే విధంగా కాకుండా నిరుత్సాహపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. రాష్ట్రంలో రుణమాఫీ అమలు కాక కొత్త రుణాలు అందక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ రైతులను అవస్థల పాలు చేస్తూ ఆర్థికంగా దోచుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో స్వామినాథ కమిషన్, సిఫారసులలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ నాయకులు గట్టిగొప్పుల రవి, దార లింగన్న, సుధాకర్, చిర్ర సూరిలాలు, వెంకన్న, రమేష్, సుగుణ, రాజయ్య పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**-జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఎం అరవింద్**

*నల్లబెల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



మెడికల్ షాపు నిర్వాహకులు నిబంధనలను అతిక్రమిస్తే వాటిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఎం అరవింద్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మెడికల్ షాపులను మంగళవారం ఔషధ నియంత్రణ బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఔషధ నియంత్రణ అధికారి అరవింద్ మాట్లాడుతూ మెడికల్ షాప్ నిర్వాహణలో అర్హత గల వైద్యులు రాసిన మందుల చీటీని బట్టి మందులు విక్రయించాలని అదేవిధంగా తప్పనిసరిగా మందులు కొనుగోలు చేసిన వారికి రసీదు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. మందుల షాపు నిర్వహకులు స్వచ్ఛందంగా మందులు విక్రయించకూడదని పేర్కొన్నారు. అధికంగా స్టెరాయిడ్ మందులు విక్రయించరాదని ఆయన తెలిపారు. అర్హత కలిగిన వైద్యులు రాసిన షుగర్ బిపికి సంబంధించిన మందుల చీటీలోని ఔషధాలు నెలనెలా కొనుగోలు చేసే వారికి సంబంధించిన వివరాలను నోటుబుక్కులో తేదీలవారీగా నమోదు చేయాలని ఆయన షాపు యజమానులకు అవగాహన కల్పించారు. నిబంధనలను అతిక్రమిస్తే ఎంతటి వారి పైన శాఖపరమైన చర్యలు తప్పదని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట భూపాలపల్లి, జనగామ, హనుమకొండ జిల్లాల ఔషధ నియంత్రణ అధికారులు బాలకృష్ణ, పావని, కిరణ్ కుమార్‌లు బృందంగా ఏర్పడి మండల కేంద్రంలోని ఆకస్మిక నిర్వహించారు.

## గీత కార్మికుడికి గాయాలు

*చెన్నారావుపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన మండలంలోని సూరిపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం నెలకొంది. రోజువారి వృత్తిలో భాగంగా దోమ్మాటి అనిల్ గౌడ్ అనే గీత కార్మికుడు సమీపంలో తాటి వనంలో కళ్ళు గీసేందుకు వెళ్లాడన్నారు. చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి కింద పడ్డాడు అన్నారు. దీంతో చెయ్యి విరిగి గాయాలు కాగా అక్కడే ఉన్న దుండి శ్రీను, గడ్డం సంతోష్‌లు వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.



## సీపీఎం పట్టణ కార్యదర్శిగా హన్మకొండ శ్రీధర్ ఎన్నిక

*నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



సీపీఎం పట్టణం 8వ మహాసభలు నర్సంపేట పట్టణంలోని ఐఎంఎ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ మహాసభలలో ప్రతినిధులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ కార్యదర్శిగా హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులుగా గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్, కలకోట అనిల్, ఎండీ ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణిని మహాసభ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ రాబోయే కాలంలో పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం పార్టీ అభివృద్ధికి సమిష్టికి పనిచేస్తామని తెలియజేశారు. సీపీఎం పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల పట్టణ కమిటీ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జనార్ధన్ గౌడ్‌కు మోకుదెబ్బ నాయకులు నివాళులు

*నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



నర్సంపేట మండలం ద్వారకపేట గ్రామానికి చెందిన సట్ల జనార్ధన్ గౌడ్ అనారోగ్యంతో మంగళవారం ఉదయం స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కీ.శే.జనార్ధన్ గౌడ్ పార్థీవ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కీ.శే.జనార్ధన్ గౌడ్ కుటుంబ సభ్యులను రమేష్ గౌడ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకన్న గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ రామసహాయం శ్రీదేవిసుధాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శీలం వీరన్న గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, జిల్లా సలహాదారులు మాచర్ల ఐలుమల్లు గౌడ్, ఆర్టీసీ జేఏసీ నాయకులు వేముల రవి గౌడ్, గౌడ సంఘం నాయకులు బూర్గు సాంబయ్య గౌడ్, సట్ల నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం మండల కోశాధికారిగా సాంబయ్య

*చెన్నారావుపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చెన్నారావుపేట మండల కోశాధికారిగా నర్మెట సాంబయ్య నియమితులయ్యారు. ఈ మేరకు వరంగల్ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ మాపై నమ్మకంతో నన్ను నియమించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీకి, డివిజన్, మండల కమిటీల నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉద్యమకారులకు ఎప్పుడు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ ఐక్యతను చాటుకుని సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# విద్యార్థులకు పోలీసు విధుల పట్ల అవగాహన కోసమే ఓపెన్ హౌస్

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



విద్యార్థులకు పోలీసు విధుల పట్ల అవగాహన కోసమే ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ (ఫ్లాగ్ డే) వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఎస్పీ కిరణ్ ఖరే పాల్గొని, ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. భూపాలపల్లి పట్టణానికి చెందిన దాదాపు 500 మంది, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఓపెన్ హౌజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే స్వయంగా పిల్లలకు పోలీసులు ఉపయోగించే ఆయుధాల గురించి, బీడి టీమ్ ఎక్విప్మెంట్, నూతన చట్టాల గురించి, షీటీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి, ఫింగర్ ప్రింట్ డివైస్‌ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి వివరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా భూపాలపల్లి జిల్లా పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఓపెన్ హౌస్, కార్యక్రమంలో భాగంగా, విద్యార్థిని విద్యార్థులకు ఆయుధాలు, షీ టీమ్స్, ట్రాఫిక్, పోలీస్ విధులు, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిస్టమ్, డాగ్ స్క్వాడ్ మరియు ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న విధుల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని, సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌ల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడ జరిగిందని పేర్కొన్నారు. నూతన చట్టాలు, పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి వివరించారు. విద్యార్థినీ విద్యార్థులకు కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్, విహెచ్ఎఫ్ సెట్‌ల గురించి అవగాహన, కల్పించడంతోపాటు, బాలికలు మరియు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం, షీటీమ్స్, పనితీరు, పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ యాప్‌ల గురించి అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100 గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఆపరేషన్) బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, ఆర్‌ఎస్‌ఐలు, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు. వివిధ పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## రామగుండం రీజియన్ స్థాయి హాకీ పోటీలు

*భూపాలపల్లి, అక్టోబర్29, (ప్రభాతవార్త)*



భూపాలపల్లి ఏరియాలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామగుండం రీజియన్ స్థాయి హాకీ పోటీలను మంగళవారం డీజీఎం సివిల్ రవికుమార్ ప్రారంభించారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో రామగుండం రీజియన్ హాకీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన రవికుమార్ పోటీలను ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, క్రీడల గౌరవ కార్యదర్శి శ్రావన్‌కుమార్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కో ఆర్డినేటర్ తిరుమల్, కెప్టెన్ పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమోషన్ కాపీలను అందజేసిన గని మేనేజర్

*భూపాలపల్లి, అక్టోబర్29, (ప్రభాతవార్త)*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో జనరల్ మజ్దూర్ ప్రమోషన్ ఆర్డర్ కాపీలను గని మేనేజర్ జాకీర్‌హుస్సేన్ అందజేశారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గని మేనేజర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి ఎం జాన్సన్, సంక్షేమాధికారి సందీప్‌కుమార్, పిట్ ఇంజనీర్ కల్లీ రమేష్, ఎం రమేష్, శివసాగర్, రాము, ఏఐటియుసి పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు జిల్లా కార్యవర్గంలో ఇద్దరికి చోటు

*మహాముత్తారం, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*

మహాముత్తారం మండలం ఎంపియుపిఎస్ నిమ్మగూడెం పాఠశాలలో ఎస్ఏ సోషల్ స్టడీస్‌గా పనిచేస్తున్న గూడెం పాపయ్యకు మరియు ఎంపిపిఎస్ యమన్‌పల్లి పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్‌ఎంగా పనిచేస్తున్న పోతుల రమేష్ ఇద్దరు జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకం కావడం జరిగింది. మా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేగుర్తి శుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్ గార్లకు మరియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య రవి నాయక్, అజ్మీర రవీందర్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.





## నల్లబాడ్జీలు ధరించి ఏఈఓల నిరసన

*భూపాలపల్లి, అక్టోబర్29, (ప్రభాతవార్త)*



వ్యవసాయ విస్తరణ అధికారులను బలవంతంగా విధుల చేయించటం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమంను చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం సమన్వయ సాధన అడహక్ కమిటీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ పోలు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని రేగొండ, కాటారం రైతు వేదికల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా తమ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పోలు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులతో బలవంతంగా పనులు చేయించటం జరుగుతుందన్నారు. డీసీఎస్ సర్వేకు సంబంధం లేని రైతు భీమా పథకంను బూచిగా పెడుతూ రాష్ట్రంలో అమాయకులైన 165 మందిని సస్పెండ్ చేయటం జరిగిందన్నారు. ఈనెల 23 వరకు సస్పెన్షన్‌ను ఎత్తివేస్తామని వ్యవసాయ డైరెక్టర్ ప్రకటించగా నేటి వరకు రద్దు చేయలేదన్నారు. వ్యవసాయశాఖ అధికారుల వైఖరిని నిరసిస్తూ నిరసన కార్యక్రమంను చేపట్టినట్లు వెల్లడించారు.

## బాణాసంచా విక్రయ దారులు అనుమతులు పొందాలి

**-ఎస్ఐ శ్రావణ్ కుమార్**

*చిట్యాల, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*



దీపావళి పండగ నేపథ్యంలో బాణాసంచా విక్రయించే విక్రయదారులు తప్పనిసరిగా అగ్నిమాపక అధికారి వద్దనుండి ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని ఎస్ఐ శ్రావణ్ కుమార్ అన్నారు. గ్రామపంచాయతీ అధికారి చే అనుమతి తీసుకోవాలన్నారు. ప్రతి విక్రయదారుడి వద్ద ఫైర్ సేఫ్టీ కొరకు నీళ్లు, ఇసుక, కార్బన్‌డయాక్సైడ్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. బాణా సంచాను జనావాసాల మధ్య కాకుండా ప్రత్యేకమైన ఖాళీ స్థలాల్లో విక్రయించాలని, నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ శ్రావణ్ కుమార్ హెచ్చరించారు.

## కార్మిక వర్గం చైతన్యంతో పోరాడి సింగరేణిని కాపాడుకోవాలి

*భూపాలపల్లి, అక్టోబర్29, (ప్రభాతవార్త)*




కార్మిక వర్గం చైతన్యంతో పోరాడి సింగరేణి పరిశ్రమను కాపాడుకోవాలని ఏఐసిసిటియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చంద్రగిరి శంకర్ అన్నారు. మంగళవారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సింగరేణి మనుగడ కోసం, సంస్థ పరిరక్షణ కోసం కార్మికులంతా కృషి చేయాలని కోరారు. అంతే కాకుండా సింగరేణిలోని 11 డివిజన్‌లలో ఏఐసిసిటియు యూనియన్ బలోపేతకు సహకరించాలన్నారు. సింగరేణి కార్మికుల ఓట్ల అవసరం అయిపోయిన అనంతరం ఆదాయపు పన్ను విషయంను ఆయా కార్మిక సంఘాలు విస్మరించాయన్నారు. ఎన్నికలు గుర్తుకు రాగానే కార్మికుల ఆదాయపు పన్ను నుండి మినహాయింపు ఇచ్చేందుకు పోరాటం చేస్తామని ప్రకటించిన సంఘాలు పట్టించుకోవటం లేదన్నారు. కార్మికుల నెలసరి వేతనం నుండి ఆదాయపు పన్ను విషయంలో వేలాది రూపాయలను కోత విధించటం జరిగిందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల విషయంలో ఏఐసిసిటియు సమరశీల పోరాటం చేస్తుందని చంద్రగిరి శంకర్ పేర్కొన్నారు.

## ప్రాబెల్ మోడల్ పాఠశాలలో ఘనంగా ఫ్రూట్స్ డే వేడుకలు

*గణపురం, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలో ప్రాబెల్ మోడల్ పాఠశాలలో మంగళవారం ఫ్రూట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ క్లాస్‌ల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు వివిధ రకాల ఫ్రూట్స్ తో పాఠశాల ఆవరణలో పేర్చి పండ్ల విశిష్టత తెలుసుకొని వాటిని రైమ్స్ ద్వారా టీచర్లు పిల్లలకు అర్థమయ్యే విధంగా నేర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల ప్రిన్సిపల్ ల్యాదల్ల కృష్ణగౌడ్ మాట్లాడుతూ ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల పిల్లలు పెద్దల ఆరోగ్యానికి చాలా మంచిదని ప్రతిరోజు పిల్లలు పళ్ళు తినాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కందికొండ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్

కురవి,అక్టోబర్29,(ప్రభాతవార్త):

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కందికొండ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి జాతరను విజయవంతం చేయాలన్నారు. వారి వెంట మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్, మాజీ జెడ్పీటీసి బండి వెంకట్‌రెడ్డి, కొర్ని రవీందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, నారాయణ రాజేందర్ కుమార్, బాదె వీరభద్రం, ఆనందం, వీరభద్ర, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం



## పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### -ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

మరిపెడ,అక్టోబర్29,(ప్రభాతవార్త):



పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. రోగులతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపాలిటికేంద్రంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సిబ్బంది రోగులకు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రైవేట్ దవాఖానాలకు దీటుగా ప్రభుత్వ దవాఖానాలో సకల సౌకర్యాలతో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరిచేస్తామని, పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, రవి, వెంకన్న, అఫ్జల్, ధర్మునాయక్, విజయనాయక్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే టిఎస్ యుటిఎఫ్ లక్ష్యం

కురవి,అక్టోబర్29,(ప్రభాతవార్త):



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే టిఎస్ యుటిఎఫ్ సంఘం ప్రధాన లక్ష్యం అని జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ అన్నారు. మంగళవారం మండలంలోని నూతన ఉపాధ్యాయులను కలిసి సంఘం సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా భావించి యుటిఎఫ్ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఉపాధ్యాయులకు పెనుశాపంగా మారిన సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి మంజుల, మండల ఆడిట్ కమిటి కన్వీనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్‌రెడ్డి ని కలసిన దైద వెంకన్న

మహబూబాబాద్,అక్టోబర్29,(ప్రభాతవార్త):



రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న మంగళవారం కలువగా దైద వెంకన్నను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ గత 32సంవత్సరాలుగా వివిధ రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశానని, 16సంవత్సరాల నుండి మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర పోషిస్తున్నానన్నారు. 2015లో తెలంగాణ జీవవైవిద్య కమిటీ సభ్యునిగా ఎన్నికైనట్లు తెలిపారు. అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టి మొక్కలునాటి వాటి ఉపయోగాలను ప్రజలకు తెలియజెప్పినట్లు తెలిపారు. ఫోన్ కొట్టు మొక్కలు పట్టు, రాఖీ కట్టు మొక్కలు పట్టు అనేక కార్యక్రమాలు చేపట్టి 16లక్షలకు పైగా మొక్కలు నాటినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్‌లు, ఎస్పీలు, డిఎస్పీలతో కలసి మొక్కలు నాటడం జరిగిందన్నారు. నేను చేసిన కార్యక్రమాలకు గాను డిఎఫ్‌వో కృష్ణగౌడ్ కృషితో 2018లో మంత్రి చందులాల్ చేతుల మీదుగా హరితమిత్ర అవార్డు అందుకున్నట్లు తెలిపారు. గతంలో గవర్నర్ రంగరాజన్ చేతుల మీదుగా రాష్ట్ర జీవవైవిద్య కమిటీ సభ్యునిగా ఉత్తమ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి రాబోయ భావితరాలకు నా జీవితాన్ని అంకితం చేస్తూ గత ఐదు సంవత్సరాలుగా దాతల సహకారంతో మొక్కలు నాటానన్నారు. నాకు ముగ్గురు పిల్లలు ఉన్నారని వారిని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ జీవనం సాగిస్తున్నానని నేను చేసిన సేవలను గుర్తించి నాకు జీవనాధారం కోసం ప్రభుత్వ పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

## మత్స్యకారుల అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉంది

### -ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

మహబూబాబాద్,అక్టోబర్29,(ప్రభాతవార్త):

రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారం స్థానిక కంబాల చెరువులో చేపపిల్లలను వదిలారు. నియోజకవర్గంలో మొత్తం 48మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘాలు రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ మార్నేని వెంకన్న, శంతన్ రామరాజు, వార్డు కౌన్సిలర్లు, మత్స్యకార సంఘం నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఈఓలను విధుల నుండి తొలగించడం సరికాదు

మరిపెడ,అక్టోబర్29,(ప్రభాతవార్త):



మండల వ్యవసాయ విస్తరణ అధికారులను డిజిటల్ క్రాఫ్ సర్వేను బైకాట్ చేసినందున విధుల నుండి తొలగించడం సరికాదని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు అన్నారు. మంగళవారం మండలంలోని గిరిపురం రైతు నేస్తం ప్రాగ్రాంలో వారు నల్లబ్యాడ్జీలు ధరించి నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఈవోలకు క్షేత్రస్థాయి సమస్యలపై భరోసా కల్పించాలని కోరారు. ఎఈవోలు పనిభారంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఏఈవోలపై కక్ష వేదింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సమస్యల సాధన కొరకు హడహక్ కమిటీ ఉన్నతాధికారులతో చర్చలు జరిపి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సైదమ్మ, సి.హెచ్ శ్వేత, శృతి, స్రవంతి, శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్లమెంట్ కన్వీనర్‌గా కొండపల్లి రాంచంద్రారావు

మహబూబాబాద్,అక్టోబర్29,(ప్రభాతవార్త):



తెలంగాణ తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్‌గా మూడవ సారి కొండపల్లి రాంచంద్రారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ అధికారి ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుసార్లు టిడిపి పార్లమెంట్ కన్వీనర్‌గా విశిష్ట సేవలు అందించారని ఆ సేవలను గుర్తించి పార్టీ అధినాయకత్వం మరోసారి అవకాశం కల్పించిందని తెలిపారు.



## భద్రమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బత్తుల కృష్ణ

మహబూబాబాద్,అక్టోబర్29,(ప్రభాతవార్త):

మున్సిపాలిటి పరిధిలోని 14వ వార్డుల పరిధిలో ఇటీవల మృతిచెందిన దాసరోజు కనకభద్రమ్మ కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు బత్తుల కృష్ణయాదవ్ మంగళవారం పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి 50కేజీల బియ్యం అందించి భరోసా కల్పించారు. ఆయన వెంట బత్తుల మల్లేశం, వీరంటి రాము, రేఖ రమేష్, గంధ్రకోటి కుమార్, బత్తుల కిరణ్, సంపంగి రవి, జిలుగుల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# క్రీడాచార్యునితో క్రీడలకు పూర్వవైభవం

చిన్నగూడూరు,అక్టోబర్29,ప్రభాతవార్త

గ్రామీణ క్రీడలు యువతలో శారీరక,మానసిక దృఢత్వాన్ని మెరుగుపరుచడంలో సహాయపడుతాయి. చిన్నగూడూరు మండల కేంద్రంతో పాటు స్థానిక ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులు గ్రామీణ క్రీడలకు పుట్టినిల్లుగా చెప్పుకుంటారు. గతంలో చిన్నగూడూరులో చాలామంది క్రీడాకారులు ఉండేవారు. ఉన్నత పాఠశాలలో చదువుకున్న అనేకమంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిబకనబరిచారు. చిన్నగూడూరులో గతంలో బిక్షపతి పిఈటి అంటే ముందుగా గుర్తుకు వచ్చేవి క్రీడలు. ఆయన మార్గదర్శకత్వంలో చాలామంది క్రీడలలో ఉన్నతస్థాయిలో ప్రతిభకనబరిచారు.

**సాయంకాలం క్రీడాకారులతో క్రీడామైదానం**

ప్రతి మనిషి బాల్యం ఆటలతోనే ప్రారంభమవుతుంది. ఆటలు ఆడడం వలన మనిషి ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండగలుగుతారు. క్రీడా కార్యకాలపాల్లో పాల్గొనడం ఒక వ్యక్తికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తుంది. ఇది శారీరక బలంతో పాటు మానసిక శక్తిని కూడా



పెంచుతుందిఇ. క్రీడలు అనేది నిర్దిష్టశైలిలో చేసే శారీరక శ్రమ విద్యార్థి సంక్షేమం, మంచి ఆరోగ్యం, మానసిక నైపుణ్యాన్ని మెరుగుపరుచడం, శారీరక ఆరోగ్యం, మానసిక దృఢీత్వాన్ని మెరుగు పరుచడంలో సహాయపడుతాయి. చిన్నగూడూరు మండలకేంద్రంలో ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో సాయంకాలం సమయం పాఠశాల విద్యార్థులతో పాటు మండల కేంద్రానికి చెందిన యువత మళ్లీ క్రీడామైదానం వైపు వస్తూ మానసిక వికాసాన్ని పెంపొందించుకుంటున్నారు. విద్యార్థులు వివిధ క్రీడల్లో రాణించి మన మన గ్రామానికి మండలానికి పేరు తీసుకరావాలని ఆశిస్తున్నారు.

**గ్రామ యువకుడు: గాడిపెల్లి అనిల్**

చిన్నగూడూరు గ్రామం క్రీడలకు,కళలకు పుట్టినిల్లు. ఒకప్పుడు పాఠశాల మైదానం క్రీడలతో గ్రామ యువకులు, పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా ఆటలు ఆడేవారు. కొంతకాలం నిశబ్దంగా మారిన పాఠశాల క్రీడామైదానాన్ని మళ్లీ ఆటలతో పూర్వ వైభవాన్ని తీసుకొస్తున్న క్రీడాచార్యుడు జక్కి నాగేశ్వర్‌సార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

**షేక్ ఇస్మాయిల్ : కబడ్డి క్రీడాకారుడు**

చిన్నగూడూరు గ్రామంలో ఒకప్పుడు చాలామంది క్రీడాకారులు అనేక స్థాయిల్లో క్రీడాప్రతిభను కనబరిచారు. మళ్లీ నూతనంగా వచ్చిన క్రీడాచార్యుడు గ్రామ యువకులను క్రీడాకారులను మైదానానికి రప్పించి మాలో ఉన్న ప్రతిభను బయటకు తీస్తున్నారన్నారు.

## తొర్రూరు వార్త

## పోలీస్ స్టేషన్ ఎదుట బాధిత కటుంబం బైటాయింపు

చిన్నగూడూరు,అక్టోబర్29,ప్రభాతవార్త



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో దసరా రోజున జరిగిన కత్తుల దాడిలో అదే గ్రామానికి చెందిన రమేష్, వెంకన్నలకు గాయాలు అయ్యాయి. దీంతో వారు చిన్న గూడూరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా వారిపై ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంగళవారం బాధిత కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ఎదుట బైటాయించారు. 15మందిపై కేసు నమోదు చేశారని మాపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోకుండా మా కుటుంబ సభ్యులనే రిమాండ్‌కు తరలించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎస్సై ఝాన్సీ మిగతావారిని కూడా అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలిస్తామని హామి ఇవ్వడంతో బాధితులు ధర్నా విరమించారు.

## నల్లబ్యాడ్జీలు ధరించి నేలపై కూర్చోని నిరసన : ఏఈఓలు

నెల్లికుదురు,అక్టోబర్ 29, ప్రభాతవార్త



ఏఈఓలపై ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాన్ని నిరసిస్తూ విధుల్లో బాగంగా రైతు వేధికల్లో నేలపై కూర్చోని నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసినట్లు స్థానిక ఏఈఓలు ప్రవీణ్,రవి,మణికంఠ,కళ్యాణి,చందన తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...గత నెలరోజులుగా ఏఈఓలు డిజిటల్ సర్వే బైకాట్ చేసినందుకు గాను ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ నెల 22న అకారణంగా రాష్ట్ర వ్యాప్తంగా తోటి ఏఈఓలను సస్పెంచడ్ చేసినందున,ఉన్నతాధికారులు ఏఈఓల అడ్‌హాక్ కమిటీతో జరిపిన చర్చల్లో సస్పెండ్ చేసిన ఏఈఓలను రివోక్ చేస్తామని,సస్పెన్షన్ ఎత్తివేయనందుకు నిరసనగా మంగళవారం రైతు వేధికల్లో నేలపై కూర్చోని నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఇప్పటికే అధిక పనిభారంతో సతమతమౌతున్న ఏఈఓలను క్షేత్రస్థాయి సమస్యలపై భరోసా కల్పించే విదంగా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## బుగులోని జాతర వేలం పాటల ఆదాయం రూ. 3 లక్షల 54 వేలు

రేగొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త



బుగులోని జాతర వేలం పాటలు ఖరారు ఆదాయం రూ. 3,54,500 వచ్చినట్లు జాతర ఈవో బిళ్ల శ్రీనివాస్, జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి తెలిపారు. వచ్చేనెల 14 నుండి 18 వరకు తిరుమలగిరి శివారు గుట్టలో జరిగే బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర వేలం పాటలు మంగళవారం తిరుమలగిరి గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ యం.కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. లడ్డు పురిహోర గత యేడాది రూ. 1,95,000లు రాగా ఈ యేడాది రూ. 2,03,000లు హెచ్చు వచ్చిందని అలాగే కొబ్బరి కాయలు గత సంవత్సరం రూ. 1,45,000లు రాగా ఈ సంవత్సరం రూ. 1,47,000లు వచ్చినట్లు తెలిపారు. పుట్నాలు పాలాలు గత సంవత్సరం రూ. 4000 రాగా ఈ యేడాది రూ. 4500లు హెచ్చు వచ్చిందని జాతర కార్య నిర్వహణ అధికారి బిల్ల శ్రీనివాస్, చైర్మన్ రొంటాల వెంకటస్వామి తెలిపారు. ఈ టెండర్ల మొత్తం రూ. 3,45,500లు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, నాయకులు గంగుల రమణారెడ్డి, పల్నాటి శ్రీను, జాతర డైరెక్టర్లు సుంకు జితేందర్,పూజారి కురుమాచలం వెంకటేశ్వర్లు, కారాట్లపల్లి రాజేందర్, చింతల బిక్షపతి, కడవెన భాస్కర్, మునిగల పాపారావు, జాతర సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ క్రీడలో యాకయ్యకు మూడవ బహుమతి

నర్సింహులపేట,అక్టోబర్ 29, ప్రభాతవార్త




అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో బాగంగా మహబాద్ ఎస్పి రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు తొర్రూరు డివిజన్ కేంద్రంలో డిఎస్పి క్రిష్ణకిషోర్ ఆధ్వర్యంలో పోలీస్ క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడల్లో స్థానిక పోలీస్ స్టేషన్లో విదులు నిర్వర్తించే యాకన్న బాల్‌బ్యాడ్మింటన్ డబుల్సులో తొర్రూరు ఎస్సైతో కలిసి మూడవ బహుమతి సాధించారు. కాగ బహుమతి సాధంచిన యాకన్నతోపాటు ఎస్సైని పలువురు అభినందించారు.

## ఆయుర్వేద వైద్యానికి ఆదరణ

తొర్రూరు,అక్టోబర్ 29,ప్రభాతవార్త



ఆయుర్వేద వైద్యానికి ఆదరణ లభిస్తుందని ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ పి కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆయుర్వేద ఆసుపత్రిలో ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని ఆయుర్వేద దినోత్సవం నిర్వహించారు. ధన్వంతరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. సంక్షేమ బాలికల గురుకుల పాఠవాల,ప్రభుత్వ జూనియర్ గురుకుల పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం దేశ వారసత్వ సంపద అని,మారుతున్న కాలంతో పాటు ఉయుర్వేదానిక ప్రస్తుతం ఆదరణ పెరుగుతుందన్నారు. అనేక ఆరోగ్య సమస్యలకు ఈ భారతీయ సాంప్రదాయ వైద్యం చక్కగా పనిచేస్తుందన్న నమ్మకం ప్రజల్లో అధికమవుతుందన్నారు. సమజ సిద్ధమైన వనమూలికాలు,వంటింట్లో అభించే దినుసులు,ప్రకృతి సిద్ధంగా దొరికే పలు పదార్థాల సమ్మిళితం ఆయుర్వేదమని తెలిపారు. ఇతర వైద్య సేవలకు ప్రత్యామ్నాయంగా ఆయుర్వేద వైద్య విధానం విస్తరిస్తుందని గుర్తు చేశారు. భివిష్యత్తు అవసరాల దృష్ట్యా ఆయుర్వేద వైద్య విద్యను రాష్ట్ర ప్రభుత ్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఔషధాల మొక్కలు విరివిగా పెంచేలా ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రమేష్,డాక్టర్ జ్వలిత,డాక్టర్ మీరాజ్,డాక్టర్ ప్రియాంక,ఫార్మసిస్టులు రమేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**-కాటారం సీఐ నాగార్జున రావు**

మల్హార్‌రావు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను కాటారం సిఐ నాగర్జున రావు, కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో నేర నియంత్రణ మరియు నేర పరిశోధనలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ప్రతి గ్రామంలోని ప్రధాన కూడలిలో మరియు వ్యాపార సముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.



## చిట్యాల ఠాణలో ఓపెన్ హౌస్

చిట్యాల, అక్టోబర్ 29, ప్రభాతవార్త



చిట్యాల పోలీస్ స్టేషన్‌లో పోలీసుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా మంగళవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆయుధాలను ప్రదర్శించి, వాటి పనితీరును సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్‌లు విద్యార్థులకు వివరించారు. పోలీసులు విధి నిర్వహణ గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేస్తున్న సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో చల్లగరిగా వాణి విద్యానికేతన్ హై స్కూలన, స్థానిక హై స్కూల్, సువిద్య డిగ్రీ కళాశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసి విద్యాభివృద్ధికి కృషిచేయాలి

*గూడూరు,అక్టోబర్29,(ప్రభాతవార్త):*

5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి విద్యాభివృద్ధికి సహకరించాలని తుడుందెబ్బ నాయకులు గూడూరు పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తుడుందెబ్బ నాయకులు మంగళవారం గూడూరు సిఐ బాబురావు, ఎస్సై గిరిధర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసిలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబందించి ఆదివాసీలకు అన్నిరకాలుగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యకుడు ఈసం సుధాకర్, కార్యదర్శి పడిగే



నాగేశ్వర్‌రావు, సారయ్య, ముఖర్జి, కిరణ్‌కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## వసతులు కల్పించలేని వారు పరిధి పెంచడం హాస్యాస్పదం

### -బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ

*ప్రభాతవార్త-సుబేదారి:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హన్మకొండ మరియు వరంగల్ జిల్లాల పరిధి పెంచాలని నిర్ణయించడం హాస్యాస్పదమని,కనీస వసతులు కల్పించలేని వారు జిల్లా పరిధి పెంచి ఏమీ చేస్తారని బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు.ఈరోజు వరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో విలీన గ్రామాలను కలిపి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్‌గా ఏర్పాటు ఈరోజు వరకు కనీస వసతులు కల్పించలేకపోయారని అని,ఈ యొక్క విలీన గ్రామాలను కలిపి ప్రజలను పర్మిషన్ల కొరకు మరియు ఇతర అవసరాల కోసం ముప్పతిప్పలు పెడుతున్నారన్నారు.ప్రస్తుత శాసనసభ్యులు ఇటీవల సమీక్ష సమావేశాలు నిర్వహించి నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది అని,రోడ్ల పై చెత్త చెదారం కంపు కొడుతోంది అని ప్రజలకు నీటి సౌకర్యాలు అందించలేక పోతున్నాము అంటున్నారు.ఇప్పుడు ఉన్న వారికే సౌకర్యాలు కల్పించలేని ప్రభుత్వం కొత్తగా ఎంత పరిధి పెంచిన ప్రజలకు ఏం లాభం ఉండదు అని అన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

*కేసముద్రం,అక్టోబర్29,(ప్రభాతవార్త):*



రాష్ట్రవ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా నాయకులు భూక్య రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దారు కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం సమస్యల పరిష్కారానికి తగిన విధంగా బడ్జెట్ కేటాయించకుండా మాటలతో కాలయాపన చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌళిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ తదితరులు ఉన్నారు.

## ఏఐసిటియు రాష్ట్ర అధ్యక్షునిగా పానుగంటి

*గూడూరు,అక్టోబర్29,(ప్రభాతవార్త):*



అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం రాష్ట్ర అధ్యక్షునిగా గూడూరుకు చెందిన పానుగంటి నర్సయ్య ఎన్ని కయ్యారు. తన ఎన్నికకు సంబం ధించి వివరాలు తెలిపారు. కరీం నగర్‌లో జరిగిన ఏఐసిటియు రాష్ట్ర మ హాసభల సందర్భంగా తనను రాష్ట్ర అధ్యక్షునిగాఎన్నుకున్నట్లు తెలిపారు. ఎంసిపిఐయు పార్టీ దాని అనుబంధసంఘాలలో వివిధ హోదాల లో తాను పనిచేశానని ప్రజా సమ స్యలపై పోరాటాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

*గూడూరు,అక్టోబర్29,(ప్రభాతవార్త):*




మండలంలోని తీగలవేణి ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులకు మిడ్‌వెస్ట్ గ్రానైట్ కంపెనీ వారి ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 41మంది విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిడ్‌వెస్ట్ జిఎం మూల వినియందర్‌రెడ్డి, అకౌంట్స్ మేనేజర్ గౌండ్ల మల్లయ్య, హెచ్.ఆర్ రామకృష్ణ, స్కూల్ హెచ్.ఎం ఫరూఖ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

*కేసముద్రం,అక్టోబర్29,(ప్రభాతవార్త):*




రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు బానోత్ సింహాద్రి అన్నారు. మంగళవారం చరణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. భవిష్యత్తు ఉద్యమాల కోసం నవంబర్ 6న ఎస్ఎఫ్ఐ మండల సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అరుణ్, దీరజ్, మోహన్, అభినయ్, యశ్వంత్, వీరన్న, నరహరి, సాయిరామ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ

*ప్రభాతవార్త-సుబేదారి:*



హనుమకొండ జిల్లాకు సంబంధించి రెండు నియోజకవర్గాలైన పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించిన ఓటర్ల ముసాయిదా ప్రచురణ జాబితాను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎం.వెంకట్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో విడుదల చేశారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు,మార్పులు చేర్పులు ఉన్నట్లయితే మరియు నూతనంగా ఓటరు నమోదు చేసుకునేవారు నవంబర్ 28వ తేదీ వరకు సంబంధిత ఓటరు నమోదు అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారికి గాని తహసిల్దార్ కార్యాలయాలలో గాని ఆన్లైన్ ద్వారా గాని మొబైల్ ఆప్ ద్వారా గాని నమోదు చేసుకోవచ్చన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఓటర్ల జాబితాకు సంబంధించిన ప్రచురణ జాబితా, సిడిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అందజేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి.శ్రీనివాస్ రావు,రావు అమరేందర్ రెడ్డి, ఎండి నేహాల్, రజనీకాంత్, సయ్యద్ ఫైజుల్లా, మణి, లక్ష్మణ్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యం

### బీజేపి జిల్లా కార్యదర్శి ఆర్‌పి జయంత్ లాల్

*పరకాల,(ప్రభాతవార్త):*

వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా ప్రజలందరూ పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వాలను తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్.పి జయంత్ లాల్ అన్నారు.మంగళవారం పరకాల పురపాలక సంఘం 21వ వార్డులో పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు వెలిశెట్టి శారద ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జయంత్‌లాల్ హాజరయి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీ బీజేపి అని ఆన్నారు.దేశ రక్షణ,సాంస్కృతి,సాంప్రదాయాలు కాపాడాలంటే బీజేపితోనే సాధ్యమ న్నారు.ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించి వారిని చైతన్యపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాములు,సునిత,జ్యోత్స్న సోనిపాల్గొన్నారు.



## ఆదర్శయూత్ నూతన కార్యవర్గ ఎన్నిక

*గూడూరు,అక్టోబర్29,(ప్రభాతవార్త):*



మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన ఆదర్శ యువజన సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కోరం రాజేష్, పొన్నం రాకేష్, కోశాధికారులుగా నీలిగొండ అనిల్, పూనెం నరేందర్, కార్యదర్శులుగా రేగ నరేష్, మేడ కళావెంకట్, కమిటీ సభ్యులుగా వెంకటేష్, అంజి, రియాజ్, ప్రణీత్, సాయికుమార్, కిషోర్, సతీష్, నిరంజన్, షాజహాన్, అన్వేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ దొర, పటేల్ బిజ్జ పొట్టయ్య, వెంకటేశ్వర్లు, సాంబయ్య, వీరస్వామి, వజ్జయ్య, కిరణ్‌కుమార్, సాగర్‌రావు, వెంకన్న, నర్సయ్య, పాపారావు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

## -వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం మల్లుభట్టివిక్రమార్క

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం డిప్యూటీసీఎం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్నిజిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్షించారు. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణకు తయారుచేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లాస్థాయిలో కలెక్టర్లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఆయన వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర ఇంటింటికుటుంబ సర్వే నిర్వహణ విధివిధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని తెలిపారు. ఈసర్వేలో ప్రజల సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ కుల వివరాలను సేకరిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతికోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపర్చడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామ, మండల జిల్లాస్థాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సీఆర్‌పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని తెలిపారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్‌లను అప్‌డేట్ చేయాలని, ఎన్యుమరేటర్‌కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ కేటాయించాలని పది ఈబీ బ్లాక్‌లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్‌వైజర్ ఉండాలని, సూపర్‌వైజర్ పదిశాతం ఇండ్లను ర్యాండంగా ఎంచుకొని డేటా వివరాలు తనిఖీచేయాలని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రతీ మండలానికి ఒక జిల్లాస్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్దస్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్‌వైజర్‌లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు, మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాటు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. నవంబరు 6నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ధరణి పాస్‌పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలన్నారు. సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలన్నారు. సర్వే సమయంలోకుటుంబ యజమానికి వారి వద్దనుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియచేయాలని, నింపిన షెడ్యూల్ ఫారంలను జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టిపరిస్థితుల్లో పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే జిల్లా వారీగా ఏరోజుకు ఆరోజు సాయంత్రం ఆరుగంటలకు తెలియచేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర ఇంటింటి సర్వను పక్కాగా చేపట్టాలన్నారు. సర్వేకు వెళ్లే ఎన్యుమరేటర్‌కు ఒక ఐడీ కార్డు జారీచేస్తామన్నారు. నేడు మండలస్థాయిలో ఎన్యుమరేటర్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించే ఫైనల్ ఫార్మాట్‌కు అనుగుణంగా సర్వేలో వివరాలను సేకరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవోలు, వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.





# అనుమతిలేకుండా బాణాసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

### - వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్

జనగామ టౌన్, అక్టోబరు 29 ప్రభాతవార్త :

జనగామ జిల్లా ప్రజలు అనుమతి లేకుండా బాణాసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ హెచ్చరించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని జిల్లాలో ఎటువంటి ప్రమాదాలు, ప్రాణ నష్టం, ఆస్తినష్టం జరగకుండా ముందస్తుచర్యల్లో భాగంగా మంగళవారం జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ జిల్లాలోని ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలతో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఎక్కడా కూడా అనుమతి లేకుండా బాణాసంచా విక్రయించరాదని ఆదేశాలు జారీచేశారు. అందులో భాగంగా మంగళవారం జనగామ పట్టణంలో బాణాసంచా అనుమతిగల తాత్కాలిక విక్రయ కేంద్రాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా డీసీపీ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన



సూచనలు చేశారు. అంతేగాకుండా ఫైర్ సేఫ్టీ పరికరాల పనితనం, అత్యవసర సమయంలో ప్రమాదాలు జరగకుండా వాటిని ఉపయోగించే విధానం మాక్‌డ్రిల్ చేయించి షాపుయొక్క అనుమతిపత్రాలను తనిఖీ చేశారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ జిల్లాలో దీపావళి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని దుకాణదారులు ఎవరూకూడా అనుమతి లేకుండా బాణాసంచా విక్రయించరాదని, అనుమతి గల దుకాణదారులు చట్టంలో పేర్కొన్న విధంగా ఫైర్‌సేఫ్టీ, సంబంధిత శాఖల అన్నిరకాల అనుమతులు, వారి సూచనలను పాటించాలని, లైసెన్స్ అనుమతిలో పేర్కొన్న అన్నిరకాల ఫైర్‌సేఫ్టీ పద్ధతులు పరికరాలు అన్ని సక్రమంగా పనిచేసే విధంగా చూసుకోవాలన్నారు. ఎవరైనా దుకాణదారులు గోడౌన్ యజమానులు అనుమతి లేని బాణాసంచా నిల్వచేసినా లేదా అనుమతిలేని రిటైల్‌దుకాణదారులకు విక్రయించిన వారిపై చట్టరిత్యా చర్యతీసుకోబడునని తెలిపారు. బాణాసంచా అక్రమంగా నిల్వ ఉంచినా అనుమతి లేకుండా అమ్మేవారి వివరాలు ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరని, ఆకస్మిక తనిఖీలో డీసీపీతోపాటు ఎస్‌హెచ్‌ఓ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐ రాజేష్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి

### - టోకెన్ల ప్రకారమే కొనుగోళ్లు జరగాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

జనగామ టౌన్, అక్టోబరు 29 ప్రభాతవార్త :

జిల్లాలోని ధాన్యం కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సూచించారు. జనగామ మండలం శామీర్‌పేట, వడ్లకొండలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం కలెక్టర్ రిజ్వాన్‌భాషా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్, ధాన్యం కొనుగోలుకు కావల్సిన పరికరాలను, గోనె సంచులను అధికారులు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం తూకంలో పాదర్శకంగా ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. కేంద్రాలకు ధాన్యం తెచ్చే ప్రతీ రైతుకు టోకెన్‌లను జారీచేయాలని, టోకెన్ల ప్రకారమే కొనుగోళ్లు నిర్వహించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్‌మిల్లులకు తరలించాలన్నారు. ప్రతీ కేంద్రంలో రైతులకు కావాల్సిన తాగునీరు, నీడలాంటి కనీస మౌలిక వసతులను ఏర్పాటుచేయాలన్నారు. కొనుగోలుకు సంబంధించిన రికార్డులను, ఆన్‌లైన్‌లో చేసే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం తీసుకొచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు ఏమైనా ఎదుర్కొంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సివిల్‌సప్లయ్ అధికారులు, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.



# లక్ష్యానికి పేదరికం అడ్డుకాదు

### -కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు మహర్ధశ

### -ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్,అక్టోబర్29,ప్రభాతవార్త:

లక్ష్యానికి పేదరికం అడ్డుకాదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు మహర్ధశ పట్టనుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటి సమితి, సోమారపు వీరస్వామి వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన డిఎస్సి పరీక్షలో ప్రభుత్వ ఉద్యోగాలు సాదించిన 12మందిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రమేష్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులన్నారు. ఉద్యోగాలు సాదించిన నూతన ఉపాధ్యాయులను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులకు సూచించారు. ఒకే గ్రామంలో 12మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాదించి మహబూబాబాద్ జిల్లాలో కంబాలపల్లి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్య క్రమంలో రామసహాయం శ్రీధర్‌రెడ్డి, సోమారపు వీరస్వామి, రామయ్య, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, ఉప్పలయ్య, సోహన్ బి, శోభారాణి, ఝాన్సీ, సతీష్, శ్రీనివాసరావు, చీరిక ఉపేందర్‌రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన హనుమకొండ విద్యార్థులు

ప్రభాతవార్త-సుబేదారి:

రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి హెచ్ఐవి ఎయిడ్స్ క్విజ్ కాంపిటీషన్లో ప్రథమ స్థానంలో నిలిచిన హనుమ కొండ జిల్లా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల కాజీపేట మరియు తేజస్వి పాఠశాలకు చెందిన విధాత్రి మరియు కలీముల్లాలను మంగళవారం హనుమ కొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తన చాంబర్లో అభినందించారు.వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను కూడా అభినందించి రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా వచ్చిన నగదు బహుమతి రూపాయలు ఐదువేలను ఒక్కొక్కరికి అందజేసి త్వరలో నిర్వ హించబోయే రీజనల్ స్థాయి పోటీలలో విజయం సాధించాలని ఆకాం క్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి,జిల్లా విద్యశాఖ అధికారి వాసంతి, అడిషనల్ డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ మదన్మోహన్ రావు స్వప్న, మాధురి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.అలాగే కలెక్టరేట్ ఆవరణలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు ఉమ్మడి వరంగల్ జిల్లాకు కేటాయించి నటువంటి సంచార హెచ్ఐవి టెస్టింగ్ మరియు నిర్ధారణ వాహనాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రారంభించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐసిటిసిలు అందుబాటులో లేని ప్రాంతాలు మరియు హైరిస్కు ప్రాంతాలలో హెచ్ఐవి బాదితుల కుటుంబ సభ్యులకు ఈ సంచార వాహనం ద్వారా హెచ్ఐవి టెస్టులు మరియు కౌన్సిలింగ్ సేవలు లభిస్తా యి.ఇందులో ఒక కౌన్సిలర్ మరియు ల్యాబ్ టెక్నిషియన్ అందుబాటులో ఉంటారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ లలితాదేవి, అడిషనల్ మోహన్ రావు, దిశా మేనేజర్ స్వప్న మాధురి డెమో వి అశోక్ రెడ్డి, రామకృష్ణ స్వచ్ఛంథ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## రైతులు ప్రభుత్వ కొనుగోలుకేంద్రంలోనే ధాన్యం కొనుగోలు చేయాలి

*పాలకుర్తి, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని కొండాపురం పెద్దతండా కె లో ఏపీఎం పిట్టల నరేందర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామిగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసే ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యాన్ని 2320, బీగ్రేడ్ ధాన్యం 2300తోపాటు సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తుందని, తేమశాతం 17శాతం మించరాదని, ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులు సురేష్‌నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు లావుడ్య భాస్కర్‌నాయక్, మాజీఎంపీపీ గడ్డం యాకస్వామి, సీసీ వెంకన్న, మంగ శోభన్‌బాబు, బాదావత్ హట్యానాయక్, బాదావత్ మల్లు, బాదావత్ రవి, రవీందర్, బాలునాయక్, శ్రీను, రాజేందర్, ఎల్లన్న, ఈఓపీ సునీత, రైతులు పాల్గొన్నారు.

## లింగాల సుభాష్‌చందర్‌రెడ్డి సేవలు మర్చిపోలేనివి

*రఘునాథపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నేత రైతు కిసాన్‌సెల్ కన్వీనర్ లింగాల సుభాష్‌చందర్‌రెడ్డి సేవలు మర్చిపోలేనివని, ఆయన స్ఫూర్తితో పార్టీని మరింత బలోపేతం చేస్తామని మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, గుడివంశీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం లింగాలసుభాష్‌చందర్‌రెడ్డి దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామల ప్రజలు, కార్యకర్తలు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతోపాటు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వారి కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డా.పి.సుగుణాకర్‌రాజు, పార్టీ నాయకులు రాపోలు రామ్మూర్తి, గొట్టం భాస్కర్, మార్కెట్ వైస్‌చైర్మన్ కొల్లూరు శివకుమార్, దిలీప్‌రెడ్డి, విజయ్‌కుమార్, క్రాంతికుమార్, మినుముల యాదవరెడ్డి, లింగాజీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, పార్టీ మండల అధ్యక్షులు కొళ్లరవి, డైరెక్టర్ రమేష్, పటేల్‌యాదవ్ పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై పోలీసులు దాడి

*గణపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో సోమవారం రాత్రి గణపురం పోలీసులు కోడిపందాల స్థావరాలపై దాడులు చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. రెండవ ఎస్ఐ పి.లాల్, సిబ్బంది యాకేష్, రంగయ్య, సందీప్, ప్రశాంత్ లతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కొంతమంది వ్యక్తులు కొత్తపల్లి సమీపంలో మక్తుమ్ అలీ ఇంటి వద్ద స్థలంలో ప్రభుత్వం నిషేదించిన కోడి పందెలను ఆడుతున్నట్లు గుర్తించారు. పది మంది వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు. అందులో ఇద్దరి వద్ద రెండు కోళ్ళు దొరికినట్లు తెలపారు. పందాల వద్ద ఉన్న పది మందిని అదుపులోకి తీసుకొని విచారించగా షబ్బీర్, బాబా మహబూబ్ ఎండి అబ్బాస్ సైదు నన్నే సహేబ్ సాదిక్ ఎండి.సలాబత్ ఖాన్ ఇమామ్ బడేసాహేబ్‌లు ఉన్నట్లు గుర్తించారు. మండల కేంద్రానికి చెందిన వీరందరూ బోళ్ల వ్యాపారం చేసున్నట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు. వారి వద్ద నుండి రెండు పందెం కోళ్ళు రూ. 1000 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులు ఐక్యం కావాలి

*దుగ్గొండి, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమకారులు చేయిచేయి కలిపి హక్కుల సాధన కోసం పాటుపడాలని టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాటి శ్రీనివాస్ అన్నారు.మండలంలోని గిర్నిబావిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఆహర్నిశలు శ్రమించిన రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులందరినీ ఏకం చేసి వారి త్యాగాలను ప్రభుత్వము గుర్తించేటట్లు చేయడమే టియుజెఏసీ ప్రధాన లక్ష్యం అన్నారు.మహానీయుల స్వప్నలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ కుటుంబపాలన వల్ల సర్వనాశనం అయిందన్నారు.టీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ఎన్నడూ కూడా ఉద్యమకారుల మాటే ఎత్తలేదన్నారు.ఉద్యమకారులు ఉద్యమకళాకారులు అమరుల కుటుంబాలను ఎప్పుడు పట్టించుకోలేదన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను పాలకులు నెరవేర్చాలన్నారు.ప్రతి ఉద్యమకారునికి 250గజాల ఇంటి స్థలము,ఇంటి నిర్మాణం ఖర్చు గుర్తింపు కార్డు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ గుంటి రాంచందర్, సెక్రెటరీ సాంబరాతి మల్లేషం, బోనగాని రవీందర్, బందెల సదానందం, సద్ది ఐల్‌రెడ్డి, బత్తుల ఐలయ్య, రఘుత్తం రెడ్డి, అనుముల రమ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనా దేశంపై ఇజ్రాయిలా దాడులు ఆపివేయ్యాలి

*దుగ్గొండి,అక్టోబర్ 29, ప్రభాతవార్త*



గత సంవత్సర కాలంగా పాలస్తీన దేశంపై అమెరిక ప్రోద్భాలంతో ఇజ్రాయిల్ చేయుచున్న దాడులను ఆపివేయాలని రైతు కూలీ సంఘం ప్రగతి శీల మహిళా సంఘం స్త్రీ సంఘటన ఆధ్వర్యంలో తిమ్మంపేట గ్రామంలో మంగళవారం ధర్నా చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు భూమా అశోక్ మాట్లాడుతూ ఏడాదిగా పశ్చిమ ఆషియా భగభగ మండుతుంది పదుల సంఖ్యలో ఒక్కరోజు వందల సంఖ్యలో జనం మరణిస్తున్నారన్నారు.గత సంవత్సరం అక్టోబర్ 7న ఇజ్రాయిల్‌పై అమాస మినిటెంట్లు జరిపిన దాడిలో 12వేల మంది ఇజ్రాయిల్ పౌరులు మరణించారన్నారు.వంద సంవత్సరాలు సాగుతున్న ప్రత్యేక్ష పరోక్ష యుద్ధము మరోసారి తీవ్రతరమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్త్రీ సంఘటన రాష్ట్ర కార్యదర్శి మోడెం శ్రీలత, నాయకులు కునూరు సతీష్ కుమార్, పిల్లల చిరంజీవి, గంగబోయిన విజయ, భాషబోయిన అనిత, కూనూరి శోభ, భక్కతట్ల శోభ, గట్టు మొగిలి, నవీన్, రవి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా రక్తదానం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ప్రధాన అనుచరుడు గాడి విజయ్ జన్మదినం సందర్భంగా స్నేహితుడు సాయిజగదీష్ ఓ పాజిటివ్ రక్తదానం చేశారు. జన్మదినాన్ని పురస్కరించుకుని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో రక్తహీనత కారణంగా బాధపడుతున్న వ్యాధిగ్రస్తుడికి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ శ్రేణులు రక్తదాత సాయిజగదీష్, గాడి విజయ్‌ను ప్రశంసించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదానం చేయడం శుభపరిణామమని కొనియాడాం

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**-కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**-కాటారం పోలీస్ స్టేషన్‌లో ఆయుధాల ప్రదర్శన**

*కాటారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*




విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో ఆయా పాఠశాలల విద్యార్థులను పోలీస్ స్టేషన్‌లో సందర్శనకు అవకాశం కల్పించారు.పలు ఆయుధ సామాగ్రిని గురించి క్లుప్తంగా వివరించారు. కాటారంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే పోలీసులు చేపట్టిన షీటీమ్స్, ట్రాఫిక్ రూల్స్ నిబంధనలు ఇతరత్రా వివరాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఏదైనా సమస్య అనిపిస్తే దృష్టికి తీసుకురావాలని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా స్థిరపడాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రీడల్లో మెరుగ్గా రాణించాలని అన్నారు. శ్రమ, కష్టమే రేపు మీ విజయాలకు తోడ్పడుతాయని, ఈవయసులో బాగా కష్టపడి చదివితేనే మంచి ఉద్యోగం సంపాదించి జీవితంలో సుఖపడవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కాటారం సిఐ ఈ.నాగార్జున రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్, పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాలల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతారాంపురం పాఠశాలను అభివృద్ధిలోకి తీసుకురావాలి

**-బెక్కంటి శ్రీనివాసరావుకు సన్మానం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను అందరి సమన్వయంతో అన్ని రంగాలు అభివృద్ధి చెందేలా పనిచేయాలని నర్సాపురం కాంప్లెక్స్ హెచ్.ఎం, కాంప్లెక్స్ నోడల్ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. సీతారాంపురం గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారు. ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవి సౌజన్యంతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలకు వచ్చిన కాంప్లెక్స్ హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ దుర్గారావు, పాఠశాల హెచ్.ఎం సుజాతపుష్పశ్రీ, పంచాయతీ కార్యదర్శి మాధవి, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సునీత, చిన్నక్క, వరలక్ష్మిదేవీ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మ వారికి ప్రత్యేకపూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నూతన పట్టువస్త్రాలతో, పూలమాలలతో అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.